

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

కరీంనగర్

పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల

సోమవారం 9 డిసెంబర్ 2024 12 పేజీలు


# రేషన్ లబ్ధిదారులకు సన్నబియ్యం పంపిణీ..?



- జనవరి నుంచి రాష్ట్రంలో సన్న బియ్యం పథకం
- రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ప్రకటన
- ప్రస్తుతం అంగన్‌వాడీ సెంటర్లు, కొన్ని ప్రభుత్వ పాఠశాలల్లో పంపిణీ
- సంక్రాంతికి ప్రారంభమైనా...??
- ఉగాది వరకు వేచి చూడాల్సి వస్తుందా...??

సూర్య కరీంనగర్ ప్రతినిధి

తెలంగాణలోని రేషన్ కార్డు లబ్ధిదారులకు కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చే ఏడాది నుంచి రేషన్ లబ్ధిదారులకు సన్నబియ్యం పంపిణీ చేయాలని నిర్ణయం తీసుకుంది. జనవరి నుంచి రాష్ట్రంలో సన్న బియ్యం పథకం ప్రారంభమవుతుందని పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడించారు. తెలంగాణలో రికార్డు స్థాయిలో 80-85 లక్షల మెట్రిక్ టన్నుల సన్నధాన్యం ఉత్పత్తి అవుతోందని చెప్పారు. అందులో 36 లక్షల టన్నులు పీడీఎస్‌కు వచ్చినా సరిపో తుందన్నారు.నెలకు 2 లక్షల టన్నుల చొప్పున సన్న బి య్యం పేదలకు పంపిణీ చేస్తామని మంత్రి వివరించారు. ప్రస్తు తం అంగన్‌వాడీ సెంటర్లు, కొన్ని ప్రభుత్వ పాఠశాలల్లో మాత్రమే సన్నబియ్యం పంపిణీ జరుగుతుంది. వచ్చే ఏడాది జనవరి నుంచి సాధారణ ప్రజలకు కూడా పూర్తి స్థాయిలో సన్నబియ్యం మంజూరు చేయాలని నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. రేషన్ డీలర్ల ద్వారా సన్న బియ్యం పంపిణీ చేస్తామని అన్నారు.



2లో

## నిబంధనలు పాటిస్తూ గ్రూప్-2 పరీక్షలకు హాజరు కావాలి

- జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా
- డిసెంబర్ 9 నుంచి హాల్ టికెట్లు డౌన్ లోడ్ చేసుకోవాలి
- అభ్యర్థులు సకాలంలో పరీక్ష కేంద్రానికి చేరుకోవాలి
- పరీక్ష కేంద్రాలకు సెల్ ఫోన్ , ఇతర ఎలక్ట్రానిక్ గ్యాడ్జెట్స్ అనుమతి లేదు
- గ్రూప్ 2 పరీక్షల నేపథ్యంలో అభ్యర్థులకు పలు సూచనలు జారీచేసిన జిల్లా కలెక్టర్

2లో

సూర్య రాజన్న సిరిసిల్ల.



## నిరుపయోగంగా బస్సు షెల్టర్

సూర్య, సెంటినరీ కాలనీ

కమాన్ పూర్ మండల కేంద్రంలోని పోలీసు అమరవీరుల స్మారక బస్టాండ్ నిరుపయోగంగా మారింది. 1997 ఏప్రిల్ 4న ఈ బస్టాండ్‌ను అప్పటి ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఎస్పీ ఎన్ వి సురేంద్రబాబు చేతుల మీదుగా ఈ బస్టాండ్ ను ప్రారంభించారు. అప్పుడు కమాన్ పూర్ ఎస్సైగా ఉన్న ఎం వెంకటరమణ ఆధ్వర్యంలో ఈ బస్టాండ్ ను నిర్మించడం జరిగింది. కాగా ఈ బస్టాండ్ ప్రారంభోత్సవంలో గోదావరిఖని ఏ ఎస్ పి సందీప్ శాండిల్య ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. అప్పటి ప్రజల సహకారంతో వెంకటరమణ శ్రమపడి ఈ పోలీసు స్మారక బస్సు షెల్టర్ ను నిర్మించడం (మిగతా 2లో)



## రాజన్న క్షేత్రంలో భక్తుల రద్దీ



సూర్య వేములవాడ

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి క్షేత్రం ఆదివారం భక్తుల రద్దీ నెలకొంది. వేకువ జాము నుండే భక్తులుఆలయానికి చేరుకొని స్వామి వారి దర్శనానికి క్యూలైన్లలో బారులు తీరారు. రాజన్నకు ఎంతో ప్రీతికరమైన కోడె మొక్కులు, తమ మొక్కుబడి కింద తల నీలాలుసమర్పించుకున్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగుండా అధికారులు ఏర్పాట్లు చేశారు. సుమారు 34,594 మంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నట్లు అధికారులు వెల్లడించారు.






# రేషన్ లబ్ధిదారులకు సన్నబియ్యం పంపిణీ?

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

రేషన్ కార్డులు ఉన్న ప్రతి లబ్ధిదారుడికి కుటుంబంలోని ఒక్కో సభ్యుడికి 6 కేజీల చొప్పున ఉచితంగా సన్న బియ్యం పంపిణీ చేయనున్నట్లు వెల్లడించారు. అయితే ఈ సన్న బియ్యం పంపిణీ మరింత ఆలస్యం కానున్నట్లు తెలుస్తోంది. సంక్రాంతి నుంచి తెలంగాణలో రేషన్ కార్డుదారులకు సన్నబియ్యం పంపిణీ చేస్తామని ప్రభుత్వం చెప్పినా.. 3 నెలలు ఆలస్యమయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి.



ప్రస్తుతం రాష్ట్ర వ్యాప్తంగా ధాన్యం కొనుగోళ్లు జరుగుతున్నాయి. అయితే కొత్త ధాన్యాన్ని వెంటనే మిల్లింగ్ చేస్తే బియ్యంలో నూక శాతం పెరుగుతుందని అధికారులు తెలిపారు. అన్నం పొల్లు పొల్లు కాకుండా ముద్దగా మారుతుందని అన్నారు. కనీసం 3 నెలల పాటు ధాన్యాన్ని తప్పకుండా నిల్వ చేయాల్సి ఉంటుందని వెల్లడించారు. ఆ తర్వాతే అన్నం తినటానికి అనుకూలంగా ఉంటుందన్నారు. దీంతో సంక్రాంతి నుంచి అనుకున్న సన్న బియ్యం.. ఉగాది నుంచి అమలయ్యే అవకాశం ఉంది.మరి ప్రభుత్వం ఈ పథకం ఎప్పుడు ప్రారంభిస్తుందో చూడాలి.

# నిబంధనలు పాటిస్తూ గ్రూప్-2 పరీక్షలకు హాజరు కావాలి

**సూర్య రాజన్న సిరిసిల్ల.**



తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిర్దేశించిన నిబంధనలను పాటిస్తూ అభ్యర్థులు ప్రశాంతంగా గ్రూప్-2 పరీక్షలకు హాజరు కావాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. డిసెంబర్ 15,16 న ఉదయం 10 గంటల నుంచి 12.30 గంటల వరకు, మధ్యాహ్నం 3 గంటల నుంచి 5.30 వరకు రెండు సెషన్లు గ్రూప్ 2 పరీక్షలు జరుగుతాయని, అభ్యర్థులకు అవసరమైన మేర పరీక్షా కేంద్రాలను సిద్ధం చేశామన్నారు. డిసెంబర్ 9 నుంచి అభ్యర్థులు తమ హాల్ టికెట్లను డౌన్లోడ్ చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు. పరీక్ష కేంద్రాలకు అభ్యర్థులను ఉదయం సెషన్ లో 8.30 నుంచి, మధ్యాహ్నం సెషన్ లో 1.30 నుంచి అనుమతించడం జరుగుతుందని, పరీక్ష కేంద్రాల గేటు ఉదయం 9.30 గంటలకు, మధ్యాహ్నం 2.30 గంటలకు మూసి వేస్తామని, దీని తర్వాత పరీక్ష కేంద్రాలకు ఎవరిని అనుమతించడం జరగదని, అభ్యర్థులు సకాలంలో పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలని కలెక్టర్ కోరారు. అభ్యర్థులు పరీక్ష కేంద్రాలకు తమ వెంట బ్లూ లేదా బ్లాక్ బాల్ పాయింట్ పెన్నులు, ఫోటోతో కూడిన హాల్ టికెట్, ప్రభుత్వం చేజారి చేసిన ఒరిజినల్ ఫోటో ఐడి కార్డ్ తీసుకుని రావాలని, హాల్ టికెట్ పై పాస్పోర్ట్ సైజ్ ఫోటో ముద్రించి తీసుకుని రావాలని, ఒకే హాల్ టికెట్ ను పరీక్ష మొత్తం వినియోగించాలని తెలిపారు. హాల్ టికెట్ లో ఫోటో సరిగ్గా లేకపోతే అభ్యర్థి 3 పాస్పోర్ట్ సైజ్ ఫోటోలు గెజిటెడ్ అధికారి లేదా చివర చదివిన విద్యాసంస్థ ప్రిన్సిపల్ సంతకంతో తీసుకువచ్చి పరీక్షా హాల్లో ఇన్విజిలేటర్ కు అప్పగించాలని అన్నారు. అభ్యర్థులు పరీక్ష కేంద్రానికి ఒక రోజు ముందు వచ్చి చూసుకోవాలని కలెక్టర్ సూచించారు. పరీక్ష కేంద్రాలకు అభ్యర్థులు క్యాలిక్యులేటర్ సెల్ఫోన్ పెన్ డ్రైవ్ ,బ్లూ టూత్ డివైసెస్, జువెలరీ, ఎలక్ట్రానిక్ గాడ్జెట్ మొదలగు సామాగ్రి తీసుకుని రావడానికి వీల్లేదని , చెప్పులు మాత్రమే వేసుకుని రావాలని షూస్ వేసుకోవద్దని, పరీక్షా కేంద్రాల వద్ద ఎటువంటి తెలిపారు. సెల్ఫోన్ బ్లూటూత్ ఇతర ఎలక్ట్రానిక్ గాడ్జెట్స్ అభ్యర్థులు తీసుకువచ్చినట్లైతే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటూ అభ్యర్థిని ఇన్వాల్వ్ చేయడం జరుగుతుందని అన్నారు. బయోమెట్రిక్ ప్రక్రియ పూర్తయ్యే వరకు అభ్యర్థులు పరీక్ష హాల్ విడిచి వెళ్ళరాదని, బయోమెట్రిక్ ఇవ్వని అభ్యర్థుల ఓ.ఎంఆర్ షీట్ వ్యాలీడ్ కాదని, బయోమెట్రిక్ విధానం ఉన్న నేపథ్యంలో అభ్యర్థులు మెహందీ టాటూ వంటివి పెట్టుకోవద్దని అన్నారు. ప్రతి పేపర్ సమయంలో అభ్యర్థి ఇన్విజిలేటర్ సమక్షంలో హాల్ టికెట్ పై సంతకం పెట్టాలని అన్నారు. మోడల్ ఓ.ఎం.ఆర్ షీట్ల ను వెబ్ సైట్ నుంచి డౌన్లోడ్ చేసుకుని సరిగ్గా బబుల్స్ చేయడం ప్రాక్టీస్ చేయాలని, ఓ.ఎం.ఆర్ షీట్ ను సరిగా చెక్ చేసుకోవాలని, పరీక్ష ముగిసే వరకు అభ్యర్థులు పరీక్షా హాల్ ను విడిచి వెళ్లడానికి వీలులేదని కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.

# రైతును రాజుగా చేయడమే లక్ష్యం

**- ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ - మార్కెట్ కమిటీ ప్రమాణస్వీకారం పాల్గొన్న ప్రభుత్వ విప్**

**సూర్య రుద్రంగి**

రైతును రాజుగా చేయడమే తెలంగాణ ప్రజా ప్రభుత్వ లక్ష్యమని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. ఆదివారం రుద్రంగి మండల కేంద్రంలోని శుభం ఫంక్షన్ ల్లో రుద్రంగి నూతన వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తోపాటు పాలకవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమం జరిగింది. మార్కెట్ కమిటీ చైర్మన్ గా చెలుకల తిరుపతి, వైస్ చైర్మన్ గా బోజ్జ మల్లేశం, డైరెక్టర్లుగా అమరబండ సాయికు మార్, గుగులోత్ గజన్, ఎసారి శ్రీనివాస్, కారీం అబ్దుల్, బానాల లావణ్య, మర్రి కిషన్, అల్లూరి సంతోష్, ఇందూరి మధు, గోపిడి రవీంధర్, ఏనుగులు లచ్చిరెడ్డి, నాగురం శంకర య్య, మాడిశెట్టి ప్రభాకర్ లు ప్రమాణ స్వీకారం చేయగా ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, రాష్ట్ర యూనియన్ కోపరేటివ్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి ముఖ్య అతిథిలుగా హాజరై శు భాకాంక్షలు తెలిపి శాలువతో సత్కరించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ వేములవాడ బహిరంగ సభలో సీఎం రేవంత్ రెడ్డి కలికోట సూరమ్మ చెరువు ప్రాజెక్టు పనులను పూర్తి చేస్తామని మాట ఇచ్చారన్నారు. 1000 కోట్లతో నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారన్నారు. మండల కేంద్రం లోని రామకృష్ణాపూర్ ఒర్రెపై 62 లక్షల రూపాయలతో కల్వర్టు నిర్మాణం, అంబేద్కర్ చౌరస్థ నుండి హనుమాన్ ఆలయం మీదుగా ఇందిరాచౌక్ వరకు 1కోటి 50లక్షల రూపాయలతో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేయడం జరిగిందన్నారు. మండల కేంద్రంలో 42 కోట్లతో ఏటీసీ సెంటర్ మంజూరు చేసుకోవడం జరిగిందని, దీని ద్వారా ఉద్యోగ ఉపాధి అవకాశాల కోసం గల్ఫ్ వెళ్ళే యువతకు శిక్షణ ఇచ్చి ఉద్యోగాలు సాధించేలా ట్రైనింగ్ ఇవ్వనుండటంతో వారికి తప్పనిసరిగా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభించనున్నాయని తెలిపారు. రుద్రంగి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్, డైరెక్టర్లు వ్యవసాయ మార్కెట్ కమిటీ అభివృద్ధితోపాటు రైతుల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేయాలన్నారు. నూతనంగా ఎన్నుకోబడ్డ పాలకవర్గానికి మా





యొక్క సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయని తెలిపారు. అనంతరం మార్కెట్ కమిటీ చైర్మన్ చెలుకల తిరుపతి, వైస్ చైర్మన్ గా బోజ్జ మల్లేశం మాట్లాడుతూ మార్కెట్ కమిటీ పాలకవర్గం నియామకానికి సహకరించిన ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, స్థానిక నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రైతులకు సేవచేసే అవకాశం రావడం ఆనందంగా ఉందన్నారు. రైతులకు అందుబాటులో ఉండి వారి సమస్యలు ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి సభ్యులు గట్ల మీనయ్య, నాగం కుమార్ మాజీ సర్పంచ్ తర్రె ప్రభలత - మనోహర్, నాయకులు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తూమ్ జలపతి, గ్రామ శాఖ అధ్యక్షుడు సామ మోహన్ రెడ్డి, గడ్డం శ్రీనివాస్ రెడ్డి, ఎర్రం గంగా నర్సయ్య, కొమిరె శంకర్, తర్రె లింగం, గండి నారాయణ, మాడిశెట్టి అభిలాష్ తో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు, రైతులు, వ్యవసాయ మార్కెట్ కమిటీ అధికారులు పాల్గొన్నారు.

# నిరుపయోగంగా బస్సు షెల్టర్

(మొదటి పేజి తరువాయి)

జరిగింది. ప్రస్తుతం అందులో ద్విచక్ర వాహనాలకు చెత్తాచెదాలని వేసేందుకు మాత్రమే పనికి వచ్చి నిరుపయోగంగా మారింది. దూర ప్రాంతాలకు వెళ్లే ద్విచక్ర వాహనదారులు ఆ బస్టాండ్ లోపల పెట్టి యధావిధిగా గ్రామాలకు వెళ్లి వచ్చిన తర్వాత తీస్తున్నారు. ఈ గ్రామంలో నుండి వందలాదిమంది ప్రయాణికులు రోడ్డుపైనే నిల్చుండే పరిస్థితి నెలకొంది. ఇప్పటికైనా ప్రభుత్వం జోక్యం చేసుకొని వెంటనే షెల్టర్ ను తొలగించి బస్టాండ్ నిర్మించాలని పలువురు కోరుతున్నారు. బస్టాండ్ ఏర్పాటు చేసి ప్రజలకు ఉపయోగకరంగా మారాలి. బీసీ సంక్షేమ సంఘం పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు నల్లబెల్లి శంకర్. కమాన్ పూర్ గ్రామంలోని పాత బస్సు షెల్టర్ ను తొలగించి నూతన బస్సు షెల్టర్ ను నిర్మించాలని బీసీ సంక్షేమ సంఘం పెద్దపెల్లి జిల్లా అధ్యక్షుడు నల్లవెల్లి శంకర్ ప్రభుత్వాన్ని కోరారు. ఇక్కడి నుండి వందలాదిమంది ప్రయాణికులు వివిధ ప్రాంతాలకు వెళుతుంటారు. వర్షాకాలంలో ఆ షెటర్లోకి పూర్తిగా నీరు చేరడంతో ప్రయాణికులు కూర్చోకుండా వీలు లేకుండా పోతుందని తెలిపారు. ఇప్పటికైనా రాష్ట్ర మంత్రి దుదిల్ల శ్రీధర్ బాబు జోక్యం చేసుకొని బస్సు స్టాండ్ నిర్మించాలని కోరారు.

# మట్టి మాఫియా చర్యలకు చలనం

**- పాండవుల గుట్టను పరిశీలించిన రెవిన్యూ అధికారులు**

**సూర్య, హుజురాబాద్**



హుజురాబాద్ ప్రాంతంలో అడ్డగోలుగా అనుమతులు లేకుండా మట్టిని తరలిస్తున్న మట్టి మాఫియా గురించి చర్యలు తీసుకోవడానికి రెవిన్యూ శాఖ అధికారులు ఆదివారం నడుము కట్టారు. ఈనెల రెండవ తేదీన " సూర్య దినపత్రికలో చిక్కరు.... దొరకరు... అధికారులతో మట్టి మాఫియా దోబూచులాట" అనే శీర్షికతో వార్త ప్రచురితమైంది. మట్టి మాఫియా ఆగడాలపై అనేకసార్లు పలువురు ఫిర్యాదు చేశారు. ఈ విషయంపై జిల్లా అధికారులు సైతం తీవ్రంగా పరిగణించడంతో ఆదివారం రెవిన్యూ ఇన్స్పెక్టర్ రంజిత్ రెడ్డి, ఇతర అధికారులతో కలిసి హుజురాబాద్ పట్టణ శివారులోని పాండవుల గుట్ట వద్దకు వెళ్లి పరిశీలన జరిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాత్రి వేళల్లో కానీ సెలవు రోజుల్లో కానీ అనుమతులు లేకుండా మట్టిని తరలిస్తే వాహనాలను జప్తు చేయడమే కాకుండా కేసులు పెట్టడం జరుగుతుందని ఆయన అన్నారు. ఏ ఒక్క వాహనం అనుమతి లేకుండా మట్టిని తరలిస్తే సీజ్ చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు.

# రచయిత పున్నం చందర్ త్రిపద చూర్ణం పుస్తకం ఆవిష్కరణ

**సూర్య, హుజురాబాద్**



హుజురాబాద్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పనిచేస్తున్న జంతు శాస్త్రము అధ్యాపకులు పున్నం చందర్ నాగమల్ల రచించిన త్రిపద చూర్ణం పుస్తకం ఆదివారం జిల్లా కేంద్రంలో జరిగిన భవాని సాహిత్య వేదిక ఆవిష్కరణ జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రముఖ కవి వైరాగ్యం ప్రభాకర్, కవి, రచయిత మల్లిక్, హాస్య బ్రహ్మ శంకర్ నారాయణలు పాల్గొని పున్నం చందర్ ను ఘనంగా సన్మానించారు. అనంతరం కవి పున్న%శీ% చందర్ మాట్లాడుతూ తెలుగు సాహిత్యం అభివృద్ధి చెందడానికి తన వంతు కృషి చేస్తానని అన్నారు. ఈ సందర్భంగా పలువురు భాషాభిమానులు ఆయన అభినందించారు.

# మహాత్మనగర్ గాంధీ యూత్ ఆధ్వర్యంలో బియ్యం అందజేత

**సూర్య తిమ్మాపూర్**

మహాత్మనగర్ గాంధీ యూత్ ఆధ్వర్యంలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన కీ శే గడ్డం విజయ వారి కుటుంబ సభ్యులకు బియ్యం అందచేయటం జరిగింది. అదేవిధంగా అనారోగ్యంతో మృతి చెందిన కీ" శే వెల్ది సుభద్ర కుటుంబ సభ్యులకు బియ్యం అందచేయటం జరిగింది ఇట్టి కార్యక్రమంలో మహాత్మనగర్ గాంధీ యూత్ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.





నేటి దినపత్రిక

సూర్య

www.suryaa.com

రాజన్నసిరిసిల్ల

సోమవారం 9 డిసెంబర్ 2024 3


# అధిక వడ్డీ ఆశ చూపి బాధితులకు కుచ్చుటోపి

- హైదరాబాద్ కేంద్రంగా సిరిసిల్లవాసి 50 కోట్ల స్కాం
- హెూటల్,రెస్టారెంట్ వ్యాపారాల్లో పెట్టుబడులకు ఆహ్వానం
- వడ్డీ, లాభాల ఆశతో కోట్ల రూపాయలు పెట్టుబడి
- వ్యాపారి అదృశ్యం కావడంతో లబోదిబోమంటున్న బాధితులు



**సూర్య రాజన్న సిరిసిల్ల**

అధిక వడ్డీలు ఆశ చూపి బాధితులకు కుచ్చుటోపి పెట్టిన సంఘటన సిరిసిల్ల పట్టణంలో సంచలనం సృష్టిస్తోంది. కోట్లాది రూపాయలు పెట్టుబడులు పెట్టి మోసపోయామంటూ బాధితులు లబోది పోమంటున్నారు. కొంతమంది పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినప్పటికీ, ఇంకా ఎంతోమంది ఏమి చేయాలో పాలు పోక తల పట్టుకుని కూర్చుం టున్నారు. కష్టపడి రూపాయి రూపాయి కూడ పెట్టి సంపాదించిన సొమ్ము ఒక్కసారిగా మాయం కావడంతో తమను ఆదుకునే దిక్కవరంటూ వాపోతున్నారు. సిరిసిల్ల పట్టణానికి చెందిన వద్దేపల్లి లక్ష్మీకాంత్(36)అనే వ్యాపారి హైదరా బాద్ కేంద్రంగా ఈ భారీ స్కాంకు తెరలేపినట్టు తెలుస్తోంది. సిరిసిల్ల పట్టణం నెహ్రు నగర్‌కు చెందిన లక్ష్మీకాంత్ బిఫోర్ ఇన్వెస్ట్మెంట్స్ అనే సంస్థను స్థాపించి పెద్ద ఎత్తున పెట్టుబడులు స్వీకరించారు. పెట్టుబడికి ఐదు రూపాయల చొప్పున వడ్డీ ఇస్తానన్నడంతోపాటు హెూటల్ వ్యాపారాల్లో వాటా కూడా ఇస్తానని నమ్మించి బాధితుల నుండి అధిక మొత్తంలో పెట్టుబడులు సేకరించినట్లు సమాచారం. గత కొంతకాలంగా బిఫోర్ బిల్లెట్ రెస్టారెంట్స్ పేరుతో రాష్ట్రవ్యాప్తంగా హెూటల్స్ బ్రాంచీలను నెలకొల్పడంతో పాటు సామాజిక కార్యక్రమాలు కూడా చేస్తూ ప్రజలను నమ్మించాడు. సామాజిక మాధ్యమాలలో ఇంటర్వ్యూ లతో ఊదరగొట్టాడు. గతంలో సామాజిక కార్యక్రమాలకు కోసం అంటూ పెద్ద




ఎత్తున సిరిసిల్లలో మ్యూజికల్ నైట్ ప్రోగ్రాం కూడా ఏర్పాటుచేసి ప్రజలను నమ్మించాడు. లక్ష్మీకాంత్ హంగు ఆర్భాటం చూసి అతనిక పరిచయస్తులతోపాటు వారికి తెలిసిన వారితో కూడా పెద్ద ఎత్తున పెట్టుబడులు పెట్టించినట్లు తెలుస్తోంది. అయితే ఈ నెల నాలుగవ తేదీ నుండి తన భర్త కనిపించడం లేదంటూ లక్ష్మీ కాంత్ కుటుంబ సభ్యులు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడంతో పెట్టుబడి పెట్టిన వారిలో ఆందోళన నెలకొంది.ఈ నెల నాలుగున ఢిల్లీ నుంచి ఇంటికి వస్తున్నానని చెప్పిన తన భర్త ఇంటికి తిరిగి రాలేదని, ఫోన్ కూడా స్విచ్ ఆఫ్ అయిందని భార్యతో పాటు కుటుంబ సభ్యులు హైదరాబాద్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో గత మూడు రోజులుగా సిరిసిల్ల పట్టణం లో తీవ్ర చర్చ నడుస్తోంది.

**- నెలనెలా వడ్డీ చెల్లించడంతో నమ్మి పెట్టుబడి పెట్టిన బాధితులు**

తన సంస్థలో పెట్టుబడి పెట్టిన వారికి నెల నెల మూడు శాతం నుండి ఐదు శాతం వరకు వడ్డీ చెల్లించడంతో ఆశపడ్డ బాధితులు తామే కాకుం డా తమకు తెలిసిన వారితో కూడా పెట్టుబడులు పెట్టించారు. ప్రతినెల క్రమం తప్పకుండా వడ్డీ చెల్లించుతుండడంతో చాలామంది గుట్టుచప్పుడు కాకుండా లక్ష్మీకాంత్‌కి డబ్బులు సమర్పించుకు న్నారు. ఈ ఘటనలో రాష్ట్రవ్యాప్తంగా సుమారు 50 కోట్లకు పైగా పెట్టుబడులు స్వీకరించినట్లు సమాచారం అందుతుంది. అయితే పెద్ద మొత్తం లో పెట్టుబడి పెట్టిన బాధితులు కొంతమంది పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసేందుకు జంకుతు న్నట్లు సమాచారం. మిర్చి బండి నడిపిస్తున్న చిన్న వ్యాపారుల నుండి పలువురు పెద్ద స్థాయి అధికారుల వరకు లక్ష్మీకాంత్ స్కాంకు బలైనట్టు సమాచారం అందుతోంది.

**- పోలీసులకు ఫిర్యాదు చేసిన బాధితులు**

సిరిసిల్ల పట్టణానికి చెందిన ఏడు మంది బాధి తులు లక్ష్మీకాంత్ మాయ మాటలు నమ్మి అధిక లాభాల ఆశతో యాబై ఐదు లక్షల వరకు పెట్టు బడి పెట్టినట్లు ఫిర్యాదు చేశారు. వీరే కాకుండా పట్టణంలో ఇంకా ఎంతోమంది బాధితులు లక్ష్మీ కాంత్ వలలో చిక్కి మోసపోయినట్లు తీవ్ర చర్చ నడుస్తుంది.ఒక్క సిరిసిల్ల పట్టణంలోనే 20 కోట్ల వరకు పెట్టుబడులు పెట్టినట్లు ప్రజలు చర్చించు కుంటున్నారు. మరోవైపు పరువు పోతుందన్న భయంతో కొంతమంది పోలీస్ స్టేషన్కు వచ్చి ఫిర్యాదు చేయడం లేదన్న సమాచారం.

## బీసీ హాస్టల్ ను సందర్శించిన ఏబీవీపీ రాష్ట్ర కన్వీనర్

**సూర్య సిరిసిల్ల టౌన్**




ఏబీవీపీ ఆధ్వర్యంలో బీసీ హాస్టల్ ను ఏబీవీపీ రాష్ట్ర హాస్టల్స్ కన్వీనర్ మారవేణి రంజిత్ కుమార్ సందర్శించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ బీసీ విద్యార్థుల వసతి గృహము చెరసాలను తలపించే విధంగా ఉందని, పిల్లల గదులకు తలుపులు లేకపోవడంచే దోమలు, దుమ్మి, దూళితో అనారోగ్యనికి గురవుతున్నారని, ఆహారంలో పురుగులు, మెరిగెలతో కూడిన భోజనాన్ని అందించడంచే విద్యార్థులు అస్వస్థకు గురవుతు న్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పిల్లలకు సరిపోయే విధంగా హాస్టల్ భవనము లేకపోవడం చే ఇబ్బందులకు గురవుతు న్నారని వీరికి వెంటనే సౌకర్యాలతో కూడిన బిల్డింగ్ ను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం గురుకుల విద్యార్థుల ప్రాణాలతో చెలగాటమాడుతుందని, 51 మంది విద్యార్థులు ప్రాణాలు కోల్పోయారని వీరి మరణాలపై హైకోర్టు సిట్టింగ్ జడ్జి విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో మద్యానికి మంత్రి ఉన్నాడే కానీ విద్యకు మంత్రి లేకపాయే.ఇప్పటికైనా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యపై దృష్టిసారించి విద్యార్థుల జీవితాలను బాగు చేయాలని లేనియె డల రాష్ట్ర వ్యాప్త ఉద్యమాలకు సిద్ధమని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ రాష్ట్ర హాస్టల్స్ జిల్లా కన్వీనర్‌లో పెల్లి రాజు రావు, ఆశిష్, కార్తీక్ అక్షయ్, విజయ్, గణేష్, భారత్, రోహిత్, పవన్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ సమస్యల వేదికను సద్వినియోగం చేసుకోండి

**సూర్య గంభీరావుపేట**

గంభీరావుపేట సబ్ డివిజన్ పరిధిలో ఉన్న ఎల్లారెడ్డిపేట వీర్నపల్లి గంభీరావుపేట ముస్తాబాద్ లకు చెందిన సిరిసిల్ల విద్యుత్ సహకార సంస్థ సెస్ విద్యుత్ వినియోగదారుల సమస్యలు పరిష్కరించేందుకు పరిష్కార వేదిక ఏర్పాటు చేస్తున్నామని సిజిఆర్ఎఫ్ నిజామాబాద్ చైర్ పర్సన్ ఈ నారాయణ ఒకరు ప్రకటనలో తెలిపారు. డిసెంబర్ 10వ తేదీ మంగళ వారం ఉదయం 10:30 నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు వీర్నపల్లి రైతు వేదికలో నిర్వహిస్తున్నామని ఆయన తెలిపారు. విద్యుత్ వినియోగ దారులు హాజరై సమస్యలు పరిష్కరించేందుకు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## సీఎం కప్ క్రీడా ఉత్సవాలలో పాల్గొన్న నాయకులు

**సూర్య తంగళ్లపల్లి**



తంగళ్ళపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ హైస్కూల్లో తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన సీఎం కప్ క్రీడా ఉత్సవాలలో భాగంగా సిరిసిల్ల అసెంబ్లీ బ్లీ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు చుక్క రాజశేఖర్, తంగళ్ళపల్లి గ్రామ మాజీ ఉపసర్పంచ్ పెద్దూరు తిరుపతి పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ గ్రామాలలో క్రీడా రంగాన్ని బలవపాతం చేసే లక్ష్యంతో నిర్వహిస్తున్న సీఎం కప్ పోటీలలో యువత అధిక సంఖ్యలో పాల్గొనాలని తెలిపారు.

## రాజన్న ఆలయంలో అయ్యప్ప భక్తి పాట ఆవిష్కరణ

**సూర్య వేములవాడ**




ప్రముఖ కళాకారుడు మారం ప్రవీణ్ కుమార్ (పప్పీ హీరో) నటించిన టువంటి అయ్యప్ప భక్తి పాటను ఆదివారం వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి సన్నిధిలో రాష్ట్ర ఉద్యమ కళాకారుల విభాగం అధ్యక్షులు యెల్ల పోశెట్టి, కొండా నరసయ్య, కౌన్సిలర్ మారం కుమార్, ఆలయ మాజీ ఆలయ ధర్మకర్త అరుణ్ తేజ చారి ఆవిష్కరించారు. అనంతరం అయ్యప్ప పాట సిడి లోగోను మాజీ జడ్పీ చైర్మన్ తీగల రవీందర్ గౌడ్, కాంగ్రెస్ నాయకులు ముప్పిడి శ్రీనివాస్ ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా నిర్మాత అంజి యాదవ్, నటుడు మారం ప్రవీణ్ కుమార్ (పప్పీ), దర్శకులు రఘు జాన్ కెమెరామెన్ శివ వేల్పుల, ప్రముఖ కొరియోగ్రాఫర్ గంగా శ్రీకాంత్, టిఆర్ఎస్ యువ నాయకులు శీలం విజయ్ యాదవ్‌లకు శుభాకాంక్షలు తెలిపారు.

## అప్పుల బాధతో వ్యక్తి ఆత్మహత్య

**సూర్య తంగళ్లపల్లి**



మండేపల్లి గ్రామానికి చెందిన మహమ్మద్ షమీమ్(46) అప్పుల బాధ భరించలేక సిరిసిల్ల మానేరు వాగులోకి దూకి ఆత్మహత్య చేసుకున్నాడు.కుటుంబ పోషణ నిమి త్తం టైలరింగ్ నిర్వహించుకునే వాడు.ఇటీవల తన పెద్ద కుమార్తె వివాహం చేయగా చిన్న కుమార్తె వివాహం అప్పుల బాధతో ఎలా చేయాలో మనస్థాపంతో అప్పులు పెరగడంతో అప్పు ల బాధలు భరించలేక ఆత్మహత్య చేసుకున్నాడని భార్య కౌసర్ తెలిపా రు.ప్రభుత్వం తమను ఆదుకోవాలని కోరారు.పోలీసులు కేసు నమోదు చేసి పోస్టుమార్టం నిమిత్తం సిరిసిల్ల ఏరియా ఆసుపత్రికి తరలించారు.

## జిల్లా స్థాయి సైన్స్ ఫేర్ లో రుద్రంగి విద్యార్థుల ప్రతిభ

**సూర్య రుద్రంగి**



రుద్రంగి మండల కేంద్రంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్ విద్యా ర్థులు వేములవాడలో నిర్వహించిన జిల్లా స్థాయి సైన్స్ ఫేర్ లో ఉత్తమ ప్రతిభ కనభరచి జిల్లా కలెక్టర్ సందీపకుమార్ ఝా, జిల్లా విద్యాధికారి జగన్మోహన్ చేతుల మీదుగా శనివారం మెమోంటో, ప్రశంస పత్రం అందుకున్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ హరినాథ్ రాజు మాట్లాడుతూ జిల్లా స్థాయి సైన్స్ ఫేర్‌లో దాదాపు 400లకు పైగా ప్రదర్శనలో రుద్రంగి కృష్ణవేణి టాలెంట్ స్కూల్ విద్యార్థి హరిచరన్ ప్రదర్శన ఉత్తమ ప్రతిభ కనభరిచి జిల్లా అధికారుల చేతుల మీదుగా మెమోంటో, ప్రశంస పత్రం అందుకోవడం సంతోషకర మన్నారు. స్కూల్ విద్యార్థి హరిచరన్ ను కరస్పాండెంట్ ఎలిగేటి నరేష్, డైరెక్టర్లు తీపిరెడ్డి వెంకట్ రెడ్డి, ఎర్రం గంగనర్సయ్య, పడాల సురేష్, ఉపాధ్యాయులు అభినందించారు.

## రాష్ట్ర స్థాయి సైన్స్ ఫెయిర్‌కి కేరళ మోడల్ విద్యార్థిని ఎంపిక పట్ల హర్షం

**సూర్య. ఇల్లంతకుంట**



జిల్లా స్థాయి సైన్స్ ఫేర్, ఇన్స్ స్పైర్ విద్యా వైజ్ఞానిక ప్రదర్శనలో ఇల్లం తకుంట మండల కేంద్రానికి చెంది న కేరళ మోడల్ హై స్కూల్ విద్యా ర్థుల నమూనాలు నామినేట్ కాగా సైన్స్ ఫేర్ లో ప్రతిభ కనబరిచిన విద్యార్థిని ఆర్లిన్ ప్రథమ స్థానంలో నిలిచి రాష్ట్ర స్థాయికి ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు కృష్ణ కుమార్ ఆదివారం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాఠశాల విద్యా ర్థిని ప్రదర్శించిన పరిశ్రమ వ్యర్థల ఉద్గారణల శుభ్రత ప్రాజెక్టు రాష్ట్ర స్థాయికి ఎంపిక కాగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా చేతుల మీదిగా అవార్డు తీసుకోవడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ప్రతి విద్యార్థిని, విద్యా ర్థుల్లో ఉన్న నైపుణ్యాన్ని గుర్తించేలా ప్రోత్సహిస్తే ఎన్నో అద్భుతాలు సృష్టిస్తా రని వారు తెలిపారు. విద్యార్థులలో ఉన్న సాంకేతిక సృజనాత్మక తను వెలికి తీసేలా విద్యార్థులను ప్రోత్సహించిన గైడ్ ఉపాధ్యాయులు బాలకృష్ణ, మహేందర్, బిన్సీ, నరేష్ రెడ్డి లను అభినందించారు.

# జగిత్యాల అభివృద్ధి కోసమే ప్రభుత్వంతో కలిసి పని చేస్తున్న

**- ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్**

**సూర్య జగిత్యాల**

జగిత్యాల అభివృద్ధి కోసమే ప్రభుత్వంతో కలిసి పని చేస్తున్న అని ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ అన్నారు. ఆదివారం జగిత్యాల రూరల్ మండలం కల్లేడ గ్రామంలో 20 లక్షల నీదులతో నూతనంగా నిర్మించిన గ్రామపంచాయతీ భవనాన్ని ప్రారంభించారు. మహిళ సంఘం సభ్యులు నిదులు మంజూరు చేయాలని వినతి పత్రం అందజేయగ నిధుల మంజూరుకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ గ్రామ సమస్యల పరిష్కారం, అభివృది చర్చ కోసమే గ్రామ సచివాలయం గ్రామ పంచాయతీ భవనం అన్నారు. లక్ష్మి పూర్ నుండి గుత్రాజ్ పల్లి, కల్లెడ వరకు బి టీ రోడ్డు మంజూరు చేసి పనులు కూడా పూర్తి కవచ్చాయన్నారు..మహిళా సంఘం భవనానికి,విశ్వ బ్రాహ్మణ కుల సంఘం భవనంకు నిధులు మంజూరు చేస్తా, గ్రామంలో



కుల మత తేడా లేకుండా అన్ని వర్గాల అభివృద్ధి కి కృషి చేస్తా అని తెలిపారు. దేశంలో రైతు రుణమాఫీ ఒక చరిత్ర, ఏక కాలంలో 20 వేల పైగా రుణ మాఫీ చేసి,రైతులను రుణ విముక్తి చేయటం కోసమే అన్నారు. జనవరి నుంచి ఇందిరమ్మ ఇళ్ల పథకం ఉంటుందని, ఇందిరమ్మ ఇళ్ల మంజూరు లో పెద మధ్యతరగతి వారికి ప్రాధాన్యం ఇస్తామన్నారు. 500 కోట్లతో మెడికల్ కళాశాల పనులు జరుగుతున్నాయి, రోడ్డు ప్రమాదాల భారిన పడ్డ వారికోసం14 కోట్లతో క్రిటీకల్ కేర్ యూనిట్ నిర్మాణం జరుగుతుందని తెలిపారు. భీర్పూర్ మండలానికి కేజీబీవీ మంజూరు చేయటం జరిగింది, అర్బన్ రూరల్ మండలం రిఆర్గనైజ్ చేస్తా, కల్లెడ గుత్రాజ్ పల్లి ప్రభుత్వ స్థలంలో మంచి ప్రభుత్వ సంస్థను ముఖ్యమంత్రి సహకారంతో తీసుకురావడానికి కృషి చేస్తా అన్నారు.ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ సందీప్ రావు, మాజీ సర్పంచ్ మహేశ్వర రావు, మాజీ ఎంపీటీసీ పరశురాం గౌడ్,ఎంపీఓ రవి బాబు, ఏఈ రాజ మల్లయ్య, సీనియర్ నాయకులు రాజన్న,మహేశ్వర రావు, రామ చంద్రం, అంకతి గంగాధర్, బాల ముకుందం, నక్కల రవీందర్ రెడ్డి, నారాయణ రెడ్డి,దమ్మ సురేందర్ రెడ్డి, శ్రీనివాస్, రమేష్, అంజి,మల్లేష్, గాదె శ్రీనివాస్, సురేష్, నాయకులు, ప్రజలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలల్లో సౌకర్యాలు అన్ని ఉంటే గేట్లకు తాళాలు ఎందుకు

**- మాజీ జెడ్పీ చైర్పర్సన్ దావ వసంత సురేష్**

**సూర్య జగిత్యాల అర్బన్**

పాఠశాలల్లో సౌకర్యాలు అన్ని ఉంటే గేట్లకు తాళాలు ఎందుకు అని జగిత్యాల మాజీ జెడ్పీ చైర్పర్సన్ దావ వసంత సురేష్ ప్రశ్నించారు. బిఆర్ఎస్ పార్టీ గురుకుల బాట కార్యక్రమంలో భాగంగా విద్యార్థుల నుండి సేకరించిన సమస్యల గూర్చి జగిత్యాల జిల్లా పార్టీ కార్యలయంలో ఆది వారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గురుకుల బాట కార్యక్రమంలో విద్యార్థుల భవిష్యత్తును చూస్తుంటే అందకారమే కనబడుతుందన్నారు. గురుకుల పాఠశాలల్లో మౌళిక వసతులైన పరిశు భ్రత కొరవడిందని, నాణ్యత లేని ఆహారం అందిస్తున్నారని దాంతో విద్యార్థులు ఆస్పత్రుల పాలవుతున్నారు. గురుకుల బాట కార్యక్రమంలో భాగంగా రాయికల్ మండలం అల్లీపూర్ గ్రామం



లోని పాఠశాలకు వెళ్తే గేట్లకు తాళాలు వేసి మమ్ములను లోనికి రానీయలేదన్నారు. ఇంది రమ్మ రాజ్యం ప్రజాపాలన కాదని, రాక్షస పాలన అని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హాయంలో రైతులకు, విద్యార్థులకు రక్షణ లేదన్నారు. ప్రజా సమస్యలపై ప్రశ్నిస్తే బీఆర్ఎస్ నాయకులను అరెస్టులు చేస్తున్నారన్నారు. పోలీసులు కాంగ్రెస్ నాయకులకు రక్షణగా నిలుస్తున్నారన్నారు. రాష్ట్రంలో ఏం అభివృద్ధి జరిగిందని విజయోత్సవాలు జరుపుకుంటున్నారన్నారు. గురుకుల పాఠశాలల్లో 50 మంది విద్యార్థులు చనిపోయారని, సిరిసిల్ల లో నేతన్నల ఆత్మహత్యలు జరుగుతున్నా పట్టించుకోవడం లేదన్నారు. గత ఎన్నికల హాయంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలలో ఏ ఒక్కటి అమలు కాలేదన్నారు.గత ఎన్నికల హాయంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలలో ఏ ఒక్కటి అమలు కాలేదన్నారు. ఉచిత బస్సులు వద్దంటే మానేస్తామని ఓ మంత్రి మాట్లాడటం సరికాదన్నారు. ముఖ్యమంత్రి రేవంత్రెడ్డిది రాక్షస పాలనగా కనిపిస్తుందన్నారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని ధరూర్ క్యాంప్లో ఉన్న అర్బన్ రెసిడెన్షియల్ స్కూల్ను సందర్శించి దానిలో ఉన్న సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్ళడంతో విద్యార్థులను అక్కడి నుంచి సౌకర్యాలు ఉన్న మల్యాల ప్రాంతానికి తరలించారన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు జక్కుల వెంకటేష్, మంతెన మధు, రాజేష్,వెంకటేష్, శ్యామ్, నాగేంద్ర బాబు తదితరులు పాల్గొన్నారు.

## ప్లాస్టిక్‌ను నిషేధిద్దాం.. పర్యావరణాన్ని కాపాడుదాం

**- 16 వార్డు కౌన్సిలర్ బలిజ పద్మా రాజారెడ్డి**

**సూర్య-కోరుట్ల**

ప్లాస్టిక్‌ను నిషేధిద్దాం పర్యావరణాన్ని కాపాడుదామని కోరుట్ల మున్సిపల్ 16వ వార్డు కౌన్సిలర్ బలిజ పద్మా రాజారెడ్డి ప్రజలను కోరారు.



ఆదివారం వార్డులో పలు మహిళా సంఘాల సభ్యులకు జుట్ బ్యాగులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్లాస్టిక్ బ్యాగులు వాడడం వల్ల మనిషికి ఎంతో నష్టం జరుగుతుందన్నారు. ప్లాస్టిక్ భూమిలో ఉండిపోయి రాబోయే రోజుల్లో అనేక ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉంటాయన్నారు. ప్రతి ఒక్కరూ ప్లాస్టిక్ బ్యాగులను నిషేధించాలని కోరారు. ఏ వస్తువుకు వెళ్లిన మన ఇంటి నుండే బట్ట సంచులను కానీ జుట్ బ్యాగులను తీసుకెళ్లాలని కోరారు. ఇండ్లల్లో చెత్తను రోడ్డుపైన మురికి కాలువలలో వేయకూడదన్నారు. తడి పొడి చెత్తను వేరు చేసి మున్సిపల్ ఆధ్వర్యంలో వచ్చే చెత్త బండికి అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్పి పావని మహిళా సంఘాల ప్రతినిధులు గుడిసెల తుక్కమ్మ, కాశమ్మ బలిజ లావణ్య తదితరులు ఉన్నారు.

## ప్రతి సామాన్యులకు వైద్యం అందించేందుకే ఆరోగ్య కేంద్రాల నిర్మాణం

**- ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్**

**సూర్య బీర్పూర్**



ప్రతి సామాన్యులకు వైద్యం అందించే విధంగా ప్రభుత్వం ముందు చూపుతో ఆరోగ్య కేంద్రాలు నిర్మాణం చేపట్టిందని ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ అన్నారు. బీర్పూర్ మండల కేంద్రంలో 1కోటి 43 లక్షలతో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నిర్మాణానికి ఆదివారం శంకుస్థాపన చేశారు. అనంతరం మాట్లాడుతూ గతం లో తాల్ల ధర్మారంలో ఈ రోజు బీర్పూర్ మండల కేంద్రములో ప్రారంభంచేసినామని మల్లి తుంగూర్‌లో కూడా ప్రారంభిస్తామన్నారు. ప్రతి అడ బిడ్డ ఆపరేషన్ లేకుండా పురుడు పోసు కోవాలి అన్నార్రు. వైద్య సిబ్బందికి ఆపరేషన్ లేకుండా కాన్పు చేయాలని అప రేషన్ తో అడ బిడ్డలకు ఎన్నో ఆరోగ్య సమస్య లు వస్తాయి అని అన్నార్రు. ఈ కార్యక్రమంలో కేడీసీసీ జిల్లా మెంబర్ ముప్పాళ్ళ రాంచందర్ రావు,డిప్యూటీ డీ ఎం అండ్ హెచ్ వో డా.శ్రీనివాస్, డి ఈ మిలింద్, బీర్ పూర్ తహసీల్దార్ ముంతాజ్ బుద్దిన్, డా.శివ కుమార్,ఆశా వర్కర్లు, మహిళలు, యువకులు,మాజి ప్రజా ప్రతినిధులు మహిపాల్ రెడ్డి, నారపాక రమేష్, ఎలగందుల అశోక్, చిక్రం మారుతి, చుంచు నరేందర్, బనుక శెంకర్ తదితరులు పాల్గొన్నారు.

## గంగారెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన ఉద్యమ సంఘాల నాయకులు

**సూర్య-కోరుట్ల**



మున్నునుకాపు రైతు సంఘం జిల్లా అధ్యక్షులు ఎలిశేట్టి గంగారెడ్డి తల్లి రాజుబాయి అనారోగ్యంతో బాధపడుతు సోమవారం మృతి చెందగా తెలంగాణ ఉద్యమకారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు దాసర్ల శ్రీశైలం, ప్రజా సంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ పేట భాస్కర్‌లు గంగారెడ్డిని పరామర్శించారు.ఆదివారం కోరుట్ల పట్టణంలోని గంగారెడ్డి నివాసంలో వారి కుటింబీకులను కలిసిన నాయకులు మృతికి గల కారణాలు అడిగి తెలుసుకొని ప్రగాఢ సానుభూతి తెలిపారు. వారి వెంట నాయకులు బొల్లారం అరుణ్ కుమార్, శనిగారపు రాజేష్, శ్యామ్‌లు వున్నారు.

## యాసంగిలో రైతులందరు సన్నవడ్లు సాగుచేయాలి

**- మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్**

**సూర్య మెట్‌పల్లి**




రైతులు సన్న వడ్లు పండించి 5 వందల రూపాయల బోనస్ పొందా లని మెట్‌పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ కూనగోవర్ధన్ రైతులను కోరారు.రైతులు ఎలాంటి సందేహం లేకుండా సన్నవడ్లు సాగుచేయాలనీ సన్నవడ్లకు 5 వందల రూపాయల బోనస్ నిరంతరం కొనసాగే పక్రియ అని డిమాండ్ ఉన్న సన్నవడ్లను సాగుచేసి లాభసాటి దిగుబడులు పొందాలని రైతులను కోరారు. ఈ కార్యక్రమంలో మల్లాపూర్ మండల అధ్యక్షులు కొమ్ముల చిన్న రెడ్డి, జిల్లా సేవాదళ్ అధ్యక్షులు అందేమారుతీ, కాంగ్రెస్ మాజీ టౌన్ ప్రెసిడెంట్ ఖుతుబొద్దీన్ పాషా, ఎండి జాఫర్, కాటిపెల్లి మహేష్, గోల్కొండ ప్రవీణ్, అమ్ముల పవన్ తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా దత్తాత్రేయ నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం

**సూర్య ధర్మపురి**



ప్రముఖ పుణ్యక్షేత్రం ధర్మపురి శ్రీ లక్ష్మీనరసింహస్వామి అనుబంధ దేవాలయమైన శ్రీ దత్తాత్రేయ స్వామి నవరాత్రి ఉత్సవాలు ఆదివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. దత్తాత్రేయ నవరాత్రి ఉత్సవాలలో బాగంగా మొదటి రోజు శ్రీ రామ లింగేశ్వరస్వామి వారికి రుద్రాభిషేకం, దేవస్థానం ఆవరణలో గల దత్తాత్రేయ స్వామి వారికి కలషపూజ, రుద్రాబి షేకం, పురుషసూక్తం, లక్షీసూక్తంలతో అబిషేకం, హరతి, మంత్రపుష్పం తదితర కార్యక్రమాలు అత్యంత వైభవంగా నిర్వహించారు.ఈ కార్యక్రమం లో దేవస్థాన అర్చకులు బొజ్జ రాజగోపాల్, పెండ్యాల విశ్వనాథ శర్మ, సాయికుమార్, సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

## జగిత్యాల పట్టణ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తా

**- ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్**

**సూర్య జగిత్యాల**



జగిత్యాల పట్టణ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ అన్నారు. ఆదివారం జగిత్యాల పట్టణంలో ని 41వ వార్డులో 10 లక్షలతో డ్రైనేజీ నిర్మాణ పనులకు మున్సిపల్ చైర్మన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ తో కలిసి భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జగిత్యాల అభివృద్ధికి 100 కోట్లతో ప్రతిపాదనలు సిఎం రేవంత్ రెడ్డి కి పంపగా ఆయన సానుకూలంగా స్పందించారన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ గిరి నాగభూషణం,స్థానిక కౌన్సిలర్ కప్పల శ్రీకాంత్, ఏఈ శరన్, వార్డు నాయకులు నారాయణ,పెద్దింటి రాజు, మల్లేష్, రమేష్, మనోహర్, గంగారాం, దేవయ్య, మర్రిపెల్లి శ్రీనివాస్, కౌన్సిలర్‌లు పిట్ట ధర్మరాజు, పంబాల రాం కుమార్, చుక్క నవీన్, బోడ్ల జగదీష్, నాయకులు దుమాల రాజ్ కుమార్, డిష్ జగన్, గిరి, పవన్, వెంకన్న, వార్డు ప్రజలు, మున్సిపల్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అడ్రియాలలో రూ.120 కోట్లతో షాఫ్ట్ నిర్మాణంకు అనుమతులు

## - 4 నిమిషాలలో... 600 మీటర్ల లోతు వరకు..

**సూర్య, సెంటినరీ కాలనీ**

దేశంలోనే అతిపెద్ద గనిగా పేరొందిన అడ్రియాల గనిలో వివిధ టెక్నాలజీలను యాజమాన్యం ప్రవేశపడుతుంది. 2015 లో హై కెపాసిటీ కలిగి లాంగ్ వాల్ టెక్నాలజీ ద్వారా బొగ్గు ఉత్పత్తి తీయాలని ఈ గనిని ప్రారంభించారు.రూ.1250 కోట్లతో ప్రారంభించిన ఈ గని దేశంలోనే మిగతా బొగ్గు గనులకు భిన్నంగా ఉంటుంది. అన్ని గనులు ఉపరితలం జీరో నుండి 300 మీటర్ల లోతు వరకు ఉన్న బొగ్గు నిల్వలను తీస్తారు. ఆడ్రియాల 300-800 మీటర్ల మధ్యలో ఉన్న బొగ్గు ను తొలగిస్తారు. ఈ గని ఓసీపీ-2 క్వారీ లో 220 మీటర్ల లోతులో పంచ్ ఎంట్రీ



(సొరంగులు)ల ద్వారా గని తవ్వకాలు జరుగుతాయి. ఈ గనిలో 4 సీమ్‌లు, 12 ప్యానల్‌లు ఉన్నాయి. 4 సీములలో 556 మిలియన్ టన్నుల బొగ్గు నిల్వలు ఉండగా, ఇప్పటివరకు 14



మిలి యన్ టన్నుల బొగ్గు తీశారు. ఈ గనిలో 84వ లెవెల్ వరకు చైర్ లిఫ్ట్ ఉండగా, సుమారు 3.5 కిలో మీటర్ల నడక, 90 లెవెల్ వరకు చైర్ కార్ ఉండగా, సుమారు 2.5 కిలోమీటర్ల వరకు ఉద్యోగులకు నడక భారం తగ్గుతుంది. ఈ క్రమంలో లోతు పెరిగిన కొద్దీ ఉద్యోగులకు నడక భారం భారీగా పెరగడం, సమయం సరిపోకపోవడం జరుగుతుంది. దీనిని దృష్టిలో ఉంచుకొని మ్యాన్ రైడింగ్ ఇన్ టెక్ ఎయిర్ షాఫ్ట్‌ను నిర్మించాలని నిర్ణయించారు. రూ.120 కోట్లతో ఎస్ట్ మేషన్ వేయగా, సీ & ఎండీ నునావత్ బలరాం నాయక్ నుండి ప్రాథమిక అనుమతులు లభించాయనీ జీఎం కొప్పుల వెంకటేశ్వర్లు, ప్రాజెక్ట్ ఆఫీసర్ కొలిపాక నాగేశ్వర రావు, మేనేజర్ కోడెం జనార్ధన్‌లు తెలిపారు.

**- రూ. 120 కోట్లతో ప్రతిపాదనలు పూర్తి**

అడ్రియాల గనిలో మ్యాన్ రైడింగ్ ఇన్ టేక్ ఎయిర్ షాఫ్ట్ నిర్మాణంకు రూ.120 కోట్ల ఖర్చు అవుతుంది. 600 మీటర్ల లోతు వరకు 7.5 మీటర్ల డయా తో షాఫ్ట్ నిర్మిస్తారు. 45 నిమిషాలలో చేరుకునే పని స్థలాలకు, షాఫ్ట్ నిర్మాణం పూర్తి అయితే 4 నిమిషాలలో చేరుతారు. 84 లెవెల్ వరకు ఈ షాఫ్ట్ నిర్మాణం పూర్తి అయితే 600-800 మీటర్ల మధ్య ఉన్న సుమారు 70 మిలియన్ టన్నుల బొగ్గు తీసే అవకాశాలు లభిస్తుంది. సీ%డ% ఎండీ నునావత్ బలరాం, డైరెక్టర్లు జీ.వెంకటేశ్వర్ రెడ్డి (పీ&పీ), డి సత్యనారాయణ రావు (ఆపరేషన్) ఆధ్వర్యంలో జీఎం కొప్పుల వెంకటేశ్వర్లు, ప్రాజెక్ట్ ఆఫీసర్ కొలిపాక నాగేశ్వరరావు, మేనేజర్ జనార్ధన్ రెడ్డిలు ప్రతిపాదనలు పూర్తి చేసారు. టెండర్ల ప్రక్రియ త్వరలో పూర్తి అవుతుంది.

## తెలంగాణ తల్లి విగ్రహా రూపురేఖల మార్పే కాంగ్రెస్ పతనానికి నాంది

**- మాజీ ఎంపీపీ నూనేటి సంపత్ యాదవ్**

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



తెలంగాణ తల్లి విగ్రహా రూపురేఖల మార్పే కాంగ్రెస్ ప్రభుత్వ పతనానికి నాంది ఆసన్నమైందని కాల్వ శ్రీరాంపూర్ మాజీ ఎంపీపీ, బిఆర్ఎస్ నాయకులు నూనేటి సంపత్ యాదవ్ అన్నారు. కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలో బిఆర్ఎస్ నాయకులతో కలిసి ఆయన మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ బిఆర్ఎస్ నాయకులు నూనేటి సంపత్ యాదవ్ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమానికి మొదలు ఎందరో మేధావులు తెలంగాణకు చిహ్నంగా తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఏర్పాటు చేస్తే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే తెలంగాణ తల్లి విగ్రహరూపు రేఖలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మార్చడాన్ని కాల్వ శ్రీరాంపూర్ బిఆర్ఎస్ పార్టీ పక్షాన తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. తెలంగాణ సాంస్కృతి సాంప్రదాయాలకు బతుకమ్మ పండుగ నిదర్శమని తల్లి విగ్రహా చేతిలో బతుకమ్మను తీసివేయడం సరికాదన్నారు. తెలంగాణ తల్లి చేయి హస్తం గుర్తు చూపిస్తుందని తెలంగాణ విగ్రహ మార్పుపై కాంగ్రెస్ ప్రభుత్వం పై తెలంగాణ ప్రజలు దుమ్మెత్తి పోస్తున్నారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి నూతన తెలంగాణ తల్లి విగ్రహ ఆవిష్కరణ విరమించుకోవాలని పాత తెలంగాణ తల్లి విగ్రహాన్ని కొనసాగించాలని వారు డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ నూనేటి సంపత్ యాదవ్, నాయకులు పుప్పాల నాగార్జున రావు, కొట్టే రవీందర్, బండ రవీందర్ రెడ్డి, బుర్ర సదానందం, కామిడీ వెంకట్ రెడ్డి, జెట్టి దేవన్న, నిదానపురం దేవయ్య ఆకుల వివేక స్వామి పటేల్, జంగా శ్రీనివాస్ రెడ్డి, జాలిగం నర్సింగ్ నేత,సదానందం తదితరులు పాల్గొన్నారు.

## షాద్ నగర్ ఎమ్మెల్యే ఇంటిని ముట్టడిస్తాం

**-వెంటనే క్షమాపణ చెప్పాలి -వెలమ సంఘం గౌరవ అధ్యక్షులు ఇనగంటి**

**సూర్య, సెంటినరీ కాలనీ**



వెలమ సామాజిక వర్గాన్ని కించపరుస్తూ మాట్లాడిన షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకరయ్య పై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని మంథని డివిజన్ వెలమ సంఘం గౌరవ అధ్యక్షులు ఇనగంటి మురళీ మనోహర్ రావు డిమాండ్ చేశారు. కమాన్ పూర్ ప్రెస్ క్లబ్ లో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. వెలమ సామాజిక వర్గం మనోభావాలు దెబ్బతినెలా చేసిన వ్యాఖ్యలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. లేనియెడల వెలమ సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని హెచ్చరించారు. అవసరమైతే షాద్ నగర్ ఎమ్మెల్యే ఇంటిని ముట్టడిస్తాం, అసెంబ్లీని సైతం ముట్టడించాడానికి వెనుకాడేది లేదని హెచ్చరించారు.

## ఎరుకల సంఘం జిల్లా నూతన కార్యవర్గం ఎన్నిక

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



పెద్దపల్లి జిల్లా ఎరుకల సంఘం నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఎన్నుక చేసినట్లు తెలంగాణ ఎరుకల ప్రజా సమితి రాష్ట్ర అధ్యక్షులు కెంసారపు తిరుపతి తెలిపారు. ప్రెస్ క్లబ్‌లో ఆదివారం నిర్వహించిన సమావేశంలో ఎన్నిక చేశారు. జిల్లా అధ్యక్షునిగా మానుపాటి రవి, ప్రధాన కార్యదర్శి అల్లెపు సదన్న, ఉపాధ్యక్షులుగా లొకిని రాజయ్య, మానుపాటి ఆంజనేయులు, రెవెల్లి శ్రీనివాస్, సహాయ కార్యదర్శులుగా మానుపాటి అనిల్, లోకినీ సది, కోశాధికారి అల్లెపు లక్ష్మీ కాంతారావు ఎన్నికయ్యారు. ఎన్నికైన వారికి సంఘం సభ్యులు శుభాకాంక్షలు తెలిపారు.

## జేఎన్టీయూలో ప్రశాంతంగా డిపార్ట్మెంట్ పరీక్షలు

**సూర్య, సెంటినరీ కాలనీ**



సెంటినరీ కాలనీ మంథని జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాలలో తెలంగాణ పబ్లిక్ సర్వీసు కమీషన్ ఆధ్వర్యంలో డిపార్ట్మెంటల్ పరీక్షలు ఆదివారం జరిగాయి. ప్రశాంతంగా పరీక్షలు ముగిసాయి. ఉదయం జరిగిన పరీక్షలో 140 మందికి గాను 39 మంది గైర్హాజర్ కాగా, 101 మంది హాజరైనట్టు ప్రిన్సిపాల్ చెరుకు శ్రీధర్రెడ్డి తెలిపారు. మధ్యాహ్నం జరిగిన పరీక్షలో 140 మందికి, 112 మంది హాజరుకాగా, 28 మంది గైర్హాజరైయ్యారు. డిపార్ట్మెంట్ల పరీక్ష సందర్భంగా పన్నూరు గ్రామపంచా యితి సిబ్బంది శానిటేషన్ చేశారు. రామగిరి పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

## ముఖ్యమంత్రిని కలిసిన యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు అవినాష్

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



పెద్దపల్లి జిల్లా యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులుగా నూతనంగా నియామకమైన అవినాష్ ఆదివారం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అవినాష్‌ను ప్రత్యేకంగా అభినందించి వెన్ను తట్టారు. ఇదే స్ఫూర్తితో ముందుకు సాగుతూ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి పనిచేయాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. పార్టీ కోసం పనిచేసిన వారికి తప్పక గుర్తింపు ఉంటుందని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి అవినాష్ కృతజ్ఞతలు తెలిపారు.

## విద్యుత్ ఘాతంతో ఆవు మృతి

**- రూ.60 వేల నష్టం**

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండలం రత్నాపూర్ గ్రామంలో ఆదివారం విద్యుత్ ఘాతంతో ఆవు మృతి చెందింది. స్థానిక రైతు భాద్రపు శ్రీనివాస్ కు చెందిన ఆవు గ్రామంలోని గొల్లవాడ ప్రాంతంలో ఉన్న అగ్రికల్చర్ ఫీడర్ కు చెందిన ఎస్ఎస్- 99 ట్రాన్స్ఫార్మర్ (25 కే.వి) వద్ద మేతకు వెళ్ళగా విద్యుత్ ఘాతానికి గురి అయింది. హర్యానాకు చెందిన జెర్సీ ఆవు అని, దీని విలువ రూ.60 వేలకు పైబడే ఉంటుందని రైతు శ్రీనివాస్ తెలిపారు. రామగిరి విద్యుత్ శాఖ ఏఈ కోరండ్ల మహేందర్ రెడ్డి ఆదేశాలతో లైన్ మెన్ బండరి శివకుమార్, జేఎల్ఎం తిప్పిరి శెట్టి రమేష్ లు సంఘటన స్థలంను పరిశీలించి ఏఈకి నివేదిక అందించారు. నిరుపేద కుటుంబానికి చెందిన రైతును ప్రభుత్వం ఆదుకోవాలని స్థానికులు కోరారు.

## జూలపల్లిలో మల్లికార్జున స్వామి శోభయాత్ర

**సూర్య, సెంటినరీ కాలనీ**



కమాన్ పూర్ మండలంలోని జూలపల్లిలో ఆదివారం పర్వతాల మల్లిఖార్జున స్వామి శోభ యాత్ర అంగరంగ వైభవంగా జరిగింది. ప్రతి ఏడాది షట్టి వారాల్లో భాగంగా మల్లిఖార్జున స్వామి శోభ యాత్ర ఎలాబోయిన వంశీయులైన నిర్వాహకులు పల్లకిలో స్వమి వారి ఉత్సవ విగ్రహాలను పల్లకిలో ప్రతిష్టించి స్వామి వారి ఆలయానికి ఊరేగింపుగా తీసుకెళ్లడం అన్నావాయితీగా వస్తున్న సంప్రదాయం. డోలు వాయిద్యాలా మధ్య ఒగ్గు కళాకారుల విన్యాసాలు, మహిళల కోలాట నృత్యాల నడుమ కన్నుల పండువగా శోభ యాత్ర కొనసాగింది. నిర్వాహకులు ఎలాబోయిన అమ్మక్క తిరుపతి ఇంటి నుండి మల్లిఖార్జున స్వామి ఆలయం వరకు కొనసాగింది. అనంతరం స్వామి వారి ఉత్సవ విగ్రహాలను ఆలయంలో పునః ప్రతిష్టించారు. ఈ శోభ యాత్రలో మల్లిఖార్జున స్వామిని గ్రామస్తులు దర్శించుకున్నారు.

## 32 సార్లు రక్తం 3 సార్లు రక్తకణాలు దానం చేసిన వై కే ఫౌండేషన్ రాష్ట్ర కార్యదర్శి అనిల్

**సూర్య యైటింక్లైన్ కాలనీ**



ఆదివారం రోజున కరీంనగర్ జిల్లా కేంద్రంలోని చల్మెడ ఆనందరావు ఆసుపత్రిలో ఉన్న సారయ్య రక్తకణాలు తక్కువ కావడంతో అత్యవసరంగా రక్తకణాలు కావాలని వై కే ఫౌండేషన్ సంస్థకి సమాచారం ఇవ్వగ స్పందించిన వై కే ఫౌండేషన్ రాష్ట్ర కార్యదర్శి అనిల్ గోదావరిఖని నుండి కరీంనగర్‌కి వచ్చి చల్మెడ ఆనందరావు హాస్పిటల్ బ్లడ్ బ్యాంక్ రక్తకణాలు దానం చేసి పేషంట్ కుటుంబానికి అండగా నిలిచారు ఈ సందర్భంగా అనిల్ మాట్లాడుతూ ఆపద సమయంలో రక్తకణాలు కావాలని చెప్పగానే గోదావరిఖని నుండి కరీంనగర్‌కి వచ్చి రక్తకణాలు దానం చేయడం జరిగింది 3 సార్లు రక్తకణాలు 32 సార్లు రక్తదానం చేసినందుకు చాలా ఆనందంగా ఉంది ప్రతి ఒకరు రక్తదానం రక్తకణాలు దానం చేయడానికి ముందుకు రావాలని అలాగే వై కే ఫౌండేషన్ ఆశయల కోసం నిరంతరం కృషి చేస్తానని అన్నారు తదుపరి అనిల్ వై కే ఫౌండేషన్ వ్యవస్థాపకులు కండెం సురేష్,ఫౌండేషన్ యువకులు పేషంట్ కుటుంబ సభ్యులు అభినందించారు.

## శ్రీహిత సూపర్ మార్కెట్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే విజయ రమణారావు

**సూర్య - సుల్తానాబాద్**



సుల్తానాబాద్ పట్టణ కేంద్రంలో గజభీంకార్ అనిల్ యాజమాన్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీహిత సూపర్ మార్కెట్‌ను ఆదివారం పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు ప్రారంభించారు. అనంతరం మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గజభీంకార్ జగన్ ఆధ్వర్యంలో కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే విజయ రమణారావు ను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకా ష్ రావు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సాయిరి మహేందర్, కాంగ్రెస్ నాయకులు ముస్త్యాల రవీందర్, బిరుదు కృష్ణ, చిలుక సతీష్, వెగొలం అబ్బయ్య గౌడ్, గజభీంకార్ శ్రీనివాస్ లతో పాటు జగన్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# అడవి శ్రీరాంపూర్‌లో టీ-ఫైబర్ ప్రారంభం

- ఇంటింటికి ఇంటర్నెట్ సేవలను టీ - ఫైబర్ ద్వారా అందిస్తాం
- రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు
- ఇంటి నుంచే 150 రకాల పౌర సేవలు అందించేందుకు మీ సేవ యాప్ సిద్ధం
- ఫైలెట్ ప్రాజెక్టు కింద మూడు గ్రామాలలో సేవలు ప్రారంభం
- టీ- ఫైబర్ యాప్ ను ఆవిష్కరించిన మంత్రి శ్రీధర్ బాబు

**సూర్య ముత్తారం**



ముత్తారం మండలంలోని అడవి శ్రీరాంపూర్ గ్రామంలో టి ఫైబర్ ప్రారంభించారు. రాష్ట్రం లోని ప్రతి ఇంటికి ఇంటర్నెట్ సేవలను టీ ఫైబర్ ద్వారా అందించేందుకు ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందని రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు అన్నారు. ఆదివారం మంత్రి డి. శ్రీధర్ బాబు హైదరాబాద్‌లో టీ – ఫైబర్ యాప్ ను పరిశ్రమల శాఖ ముఖ్య కార్యదర్శి జయేష్ రంజన్‌తో కలిసి లాంచ్ చేశారు. ఈ కార్య క్రమంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష, అదనపు కలెక్టర్ అరుణశ్రీ తో కలిసి ముత్తారం మండలం అడవి శ్రీరాంపూర్ గ్రామ పంచాయతీ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గోన్నారు. అనం తరం మంత్రి శ్రీధర్ బాబు సమక్షంలో ఐటీ పరిశ్రమల శాఖ మన రాష్ట్రంలో 7,592 కోట్ల పెట్టుబడులు పెట్టేందుకు ఆజాద్ ఇంజనీరింగ్, ప్రీమియర్ ఎనర్జిస్, గ్లోబల్ ఎన్విరాన్మెంట్, లెన్స్ కార్ట్ సంస్థలతో ఎంఓయూ కుదుర్చుకున్నాయి. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడు తూ ప్రజలకు అందించే టి–ఫైబర్ యాప్ ద్వారా



టెలిఫోన్, ఇంటర్నెట్, కేబుల్ టీవీ, కంప్యూటర్ వంటి అన్ని రకాల సౌకర్యాలు అందుబాటులో ఉంటాయని, వీటిని వినియోగించుకోవాలని మంత్రి సూచించారు. రాష్ట్రవ్యాప్తంగా ముందస్తు గా మూడు పైలెట్ గ్రామాలను ఎంపిక చేసి టీ ఫైబర్ యాప్, ఇంటింటికి ఇంటర్నెట్ కనెక్షన్స్ సౌకర్యాలు కల్పించామని, ఇందులో నుంచి వచ్చే అనుభవాలను దృష్టిలో ఉంచుకొని రాష్ట్ర వ్యాప్తం గా ఈ సేవలు విస్తరిస్తామని అన్నారు. టీ ఫైబర్ ప్రాజెక్టు ద్వారా మొదటి సంవత్సరం ముప్పై వేల ప్రభుత్వ కార్యాలయాలకు బ్రాడ్బ్యాం డ్ కనెక్షన్ అందిస్తామని అన్నారు. మీ సేవా ద్వారా 150 రకాల పౌర సేవలను ప్రజలకు మరింత చేరువ చేసేందుకు ప్రభుత్వం ప్రత్యేకం గా మొబైల్ యాప్ సిద్ధం చేయడంతో పాటు రద్దీ ప్రాంతాల్లో క్యూ ఎస్కేలను ఏర్పాటు చేయనుంద ని అన్నారు. షాపింగ్ మాల్స్ మెట్రో స్టేషన్లు సమీకృత కలెక్టరేట్లు, తదితర ప్రాంతాలు ఇంట రాక్టివ్ క్యూ ఎస్కే ద్వారా ప్రజల పౌర సేవలు పొందవచ్చని, దరఖాస్తు నింపడం చెల్లింపులు చేయడం సర్టిఫికెట్ ప్రింట్ తీసుకునే అవకాశాలు కల్పిస్తామని అన్నారు. మీ సేవలో ప్రభుత్వం కొత్త సర్వీసులు చేర్చిందని, పర్యాటకశాఖ హెూటల్స్, పర్యాటక ప్యాకేజీల బుకింగ్, దివ్యాం గుల గుర్తింపు కార్డులు, వయో వృద్ధుల సంక్షేమ కేసుల పర్యవేక్షణ సర్టిఫికెట్ల జారి, అటవీ శాఖకు సంబంధించి వన్యప్రాణుల బాధితులకు సహా యం కొత్తవి జారి, వాల్టా చట్టం కింద చెట్ల తొలగింపు తరలించేందుకు అనుమతులు వంటి సేవలు అందుబాటులో ఉంటాయని అన్నారు.

**- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ**

పైలెట్ ప్రాజెక్టు కింద ముత్తారం మండలంలోని అడవి శ్రీరాంపూర్ గ్రామాన్ని ఎంపిక చేసి ప్రతి ఇంటికి ఇంటర్నెట్ కనెక్షన్, టెలిఫోన్ కనెక్షన్ అందించినందుకు కలెక్టర్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిపిఓ వీర బుచ్చయ్య, జడ్పీ సీఈఓ నరేందర్, మంథని ఆర్డీవో సురేష్, సంబంధిత అధికారులు, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు చొప్పరి సదానందం, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దొడ్డ బాలాజీ, పిఎస్సిఎస్ చైర్మన్ అల్లాడి యాదగిరి రావు, ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు మద్దెల రాజయ్య, కిసాన్ సెల్ మండల అధ్యక్షులు గాదం శ్రీనివాస్, మైనార్టీ సెల్ అధ్యక్షులు వాజిద్ పాషా, అడవి శ్రీరాం పూర్ మాజీ ఎంపీటీసీ దొడ్డ గీతారాణి, మాజీ సర్పంచులు తూటి రజిత రఫీ, సంపత్ రావు, కాంగ్రెస్ నాయకులు చాన్మియా బొల్నేని బుచ్చం రావు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అయ్యప్ప స్వామి పడిపూజ మహోత్సవం

**సూర్య యైటింక్లైన్ కాలనీ**



18 వ డివిజన్ అల్లూరులో కొయ్యాడ సంతోష్ రమ్య, సంతోష్ గౌడ్, కొయ్యా డ శంకర్, సత్యవతి, దంపతులు ఘనంగా మహా పడిపూజ మొహెూత్స వం జరిగింది. అయ్యప్పకు అభిషేకం తో పాటు అమ్మవారికి కుంకుమ పూజ ప్రత్యేకంగా చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మంథని మాజీ MLA పుట్ట మధుకర్ శైలజ పాల్గొని ఈ సీజన్‌లో అయ్య ప్పలు భక్తి శ్రద్దలతో పూజలు చేస్తారని ఈ పూజలతో వారికుటుంభంతో పాటు ఈ సమాజం ఆయురారోగ్యాలతో పాటు వ్యవసాయం అభివృద్ధి చెందాలని ఆ అయ్యప్ప వేడుకలు కోవడం జరిగింది. వీరితో పాటు ఈ కార్యక్రమం పూజారి సాయి కిరణ్ శర్మ ఆధ్వర్యంలో నాయకులు జక్కు రాకేష్, పూదరి సత్యనారాయణ, కార్పొరేటర్ శెంకర్ నాయక్, సాగంటి శెంకర్, EX కార్పొరేటర్ స్టాలిన్ గౌడ్, నాయకులు మెడిసధి, గోపాల్ రావు, కండె సాగర్, బద్రి, దేవేందర్, స్వాములు ఛారి అర్చకులు పాండే పవన్ పాల్గొన్నారు.

## డిస్పెంసరి ని సందర్శించిన ఏరియా జనరల్ మేనేజర్

**సూర్య, సెంటినరీ కాలనీ**



ఆర్జీ–2 ఏరియా పరిధిలోని సెక్టార్–3 డిస్పెంసరిని ఏరియా జనరల్ మేనేజర్ బి.వెంకటయ్య సందర్శించారు. వారు డిస్పెంసరిని సందర్శించి రోజు వస్తున్న రోగుల వివరాలు, మందులు, అక్కడ ఉన్న సదుపాయాలు తదితర వివరాలు అడిగి తెలుసుకొని, ఉద్యోగులకు వారి కుటుంబ సభ్యులకు వైద్య పరమైన ఇబ్బందులు లేకుండా చూడాలనీ వైద్యులకు సూచించారు. ఏరియా జనరల్ మేనేజర్‌గా పదవి భాధ్యతలు స్వీకరించిన తరువాత మొదటి సరిగా డిస్పెంసరికి వచ్చిన వారిని వైద్య సిబ్బంది శాలువాతో సన్మానించి పూలమొక్క ను అందజేశారు. వారి వెంట ఎస్ఓటు జీఎం ఏం,రాముడు, ఏరియా ఇంజనీర్ నరసింహారావు, మెడికల్ సూపరింటెండెంట్ డా.మహిపాల్, డీజీఎం సివిల్ ధనుంజయ, డా.చంద్ర శేఖర్, మెడికల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత కంటి వైద్య శిబిరానికి భారీ స్పందన

**సూర్య ఓదెల**

ఓదెల మండలం పోత్కపల్లి గ్రామపంచాయతీ కార్యాలయం ఆవరణలో సింగిల్ విండో చైర్మన్ ఆళ్ల సుమన్ రెడ్డి ఆధ్వర్యంలో విజన్ కేర్ వ్యవస్థాపక అధ్యక్షులు, నేత్ర వైద్య నిపుణులు పూదరి దత్త గౌడ్, ఓదెల మాజీ ఎంపిటిసి బోడకుంట శంకర్ సహకారంతో ఆదివారం రోజు నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరానికి బారి స్పందన లభించింది. 262 మందికి ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించగా పరీక్షల్లో 57 మందికి కంటిలో పొరలు ఉన్నా యా నిర్ధారించారు. వారికి ఉచితంగా కంటి ఆపరేషన్ నిర్వహిస్తామని ఆళ్ళ సుమన్ రెడ్డి తెలిపారు. ఉచిత రవాణా, భోజన వసతులు కల్పిస్తామన్నారు. ఇంకా ఎవరైనా కంటిలో పొరలు ఉంటే నేరుగా సంప్రదించాలని ఆయన అన్నారు. కార్యక్రమంలో నేత్ర వైద్య నిపుణులు పూదరి దత్త గౌడ్, లగిశెట్టి వంశీ,మాజీ ఎంపీటీసీ బోడగుంట శంకర్, గీతాంజలి డిగ్రీ కళాశాల కర స్పాండెంట్ రాజేష్ కుమార్, రెడ్డి రజినీకాంత్,అంబాల కొమురయ్య,వంగ శ్రీనివాస్, రమణారెడ్డి పాల్గొన్నారు.

## శ్రీధర్ బాబు చిత్రపటానికి పాలాభిషేకం

**- అడవి శ్రీరాంపూర్‌ని టీ ఫైబర్‌లో ఎంపిక చేసినందుకు కృతజ్ఞతలు**

**సూర్య ముత్తారం**



ముత్తారం మండలంలోని అడవి శ్రీరాం పూర్ గ్రామాన్ని టీ ఫైబర్ ప్రాజెక్టులో భాగంగా ఎంపిక చేసినందుకు ఐటి మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబుకు అడవి శ్రీరాంపూర్ గ్రామ ప్రజలతో పాటు ముత్తారం మండలంలోని ప్రజలు ప్రత్యే కంగా ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా గ్రామంలోని ప్రజలు శ్రీధ ర్ బాబు చిత్రపటానికి పాలా భిషేకం చేశారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు చొప్పరి సదానందం, దొడ్డ బాలాజీ, మద్దెల రాజయ్య, వాజిద్ పాషా మాట్లాడుతూ మంత్రి శ్రీధర్ బాబుకు శ్రీరాంపూర్ గ్రామం పైన ప్రత్యేక శ్రద్ధ ఉందని అడవి శ్రీరాంపూర్ అంటే కాంగ్రెస్ అని కాంగ్రెస్ అంటే శ్రీరాంపూర్ అని తెలిపారు. విద్యావంతుడైన శ్రీధర్ బాబును మంథని నియోజకవర్గ ప్రజలు తెలివితో గెలిపించుకోవడం వలన మంథని నియోజ కవర్గం తో పాటు రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమం లో పిఎస్సిఎస్ చైర్మన్ అల్లాడి యాదగిరి రావు, కిసాన్ సెల్ మండల అధ్యక్షులు గాదం శ్రీనివాస్, మైనార్టీ సెల్ అధ్యక్షులు వాజిద్ పాషా, అడవి శ్రీరాంపూర్ మాజీ ఎంపీటీసీ దొడ్డ గీతారాణి, మాజీ సర్పం చులు తూటి రజిత రఫీ, సంపత్ రావు, కాంగ్రెస్ నాయకులు చాన్మియా, అజీమ్ ఖాన్, అశోక్, చెల్కల జితేందర్ యాదవ్, రాజు పాల్గొన్నారు.

## పందిళ్లలో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో పెద్దమ్మ బోనాలు

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని పందిళ్ళ గ్రామంలో నూతనంగా నిర్మిం చిన శ్రీ పెద్దమ్మతల్లి, ముదిరాజ్, జంపన్న,పోత లింగన్న విగ్రహాలు ప్రతి ష్టాపన పూర్తయిన సందర్భంగా ముదిరాజ్ కులస్తులు పెద్దమ్మ బోనాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు బోనాలు నెత్తిన ఎత్తుకొని డప్పు చప్పుల మధ్య శివశక్తుల నృత్యాల మధ్య పురవీధుల గుండా పెద్దమ్మతల్లి ఆలయానికి చేరుకొని బోనాలు సమర్పించి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా తమ పిల్లా పాపలు సల్లగా ఉండాలని సమృద్ధిగా వర్షాలు కురిసి పాడిపంటలు సక్రమంగా పండాలని ఆయురారోగ్యాలతో ఉండాలని పోచమ్మ తల్లిని వేడుకున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ ముదిరాజ్ సంఘం నాయకులు, మత్స్య పారిశ్రామిక శాఖ సొసైటీ అధ్య క్షులు దాసరి మల్లేష్ ఉపాధ్యక్షులు కందుల మల్లేష్ కార్యదర్శి బండి రవి, సభ్యులు పోతర వేన మహేష్, పోతర వేన లక్ష్మణ్, పోతర వేన సుధాకర్, పోతర వేన కొమురయ్య, ఆలయ కమిటీ సభ్యులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## సింగరేణిలో ఇక మైనింగ్ ఇంజనీర్లుగా మహిళలు

**- మొదటిసారిగా 28 మంది ఎంజీటీల నియామకం**

**సూర్య, సెంటినరీ కాలనీ**



సింగరేణి భూగర్భంలో అధికా రులే భయం... భయంగా పనిచేస్తారు. అలాంటి గనులలో ఇక మహిళా అధికారులు కూడా పనిచేయడానికి ముందు కు వచ్చారు. నారీమణుల సత్తా పురుషాదిక్యం ముందు తక్కువ కాదని నిరూపించుకొనే అవకాశం మహిళ ఇంజనీర్లకు వచ్చింది. హైదరా బాద్, బెంగళూరు వంటి పట్టణాలలో సాఫ్ట్ వేరు ఇంజనీర్లుగా పనిచేసే మహిళలు,ఇక తాము తక్కువేమి కాదని గనులలో పనిచేయడానికి వస్తు న్నారు. ఇటీవల సింగరేణి యాజమాన్యంతో 88 మేనేజ్మెంట్ ట్రైనింగ్ (ఎం.జీ.టీ) పోస్టుల భర్తీకి పరీక్షలు నిర్వహించింది. ఇందులో 28 మహి ళలు మైనింగ్ ఇంజనీర్లుగా ఎంపికయ్యారు.అర్జీ–1 డివిజన్ కు 5గురు, అర్జీ–2 కు 6గురు, శ్రీరాంపూర్ కు ముగ్గురు, భూపాలపల్లికి ఆరుగురు, కొత్తగూడెంకు ఆరుగురు, మణుగూరుకు ఇద్దరు చొప్పున మహిళ మైనింగ్ ఇంజనీర్ లకు పోస్టింగ్ ఇచ్చారు. ఇప్పటికే కారుణ్య నియామకాల్లో ఇతర శాఖలలో మహిళల శాతం మహిళా ఉద్యోగుల శాతం పెరుగుతుంది. దీనికి తోడు భూగర్భంలో మహిళలు ఇంజనీర్లు పెరుగుతే వీరికి అనుబం ధంగా మహిళ హెల్పర్లు,మహిళా జనరల్ మజ్దూర్‌లను వీరి వెంబడి పని స్థలాలలోకి పంపిస్తారని తెలిసింది.

## విద్యుత్ సమస్యల పరిష్కారానికి విద్యుత్ ప్రజావాణి

**సూర్య, కోనరావుపేట**

విద్యుత్ వినియోగ దారుల సమస్యల పరిష్కారానికి కోనరావుపేట మండ లంలోని సెస్ ఆఫీసులో ప్రతి సోమవారం 10:30 గంటల నుండి 1:00 గంటల వరకు విద్యుత్ ప్రజావాణి కార్యక్రమం నిర్వహించబడునని సెస్ ఏఈ దివ్య ఒక ప్రకటనలో తెలిపారు. వినియోగదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, విద్యుత్ సమస్యలపై ఫిర్యాదులు తీసుకుని సకాలంలో సమస్యలను పరిష్కరిస్తామని అన్నారు.

## మార్కెట్ కమిటీ చైర్మన్ కు సన్మానం

**సూర్య కోనరావుపేట**



కోనరావుపేట మండల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కచ్చకాయల ఎల్లయ్యను మండల శాలివాహన సంఘం నాయకులు ఆదివారం సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ రైతును రాజుగా చేయాలన్నదే కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యమని అన్నారు.రైతుల సంక్షేమం కోసం నిత్యం పని చేస్తామని అన్నారు. రైతు సమస్యల పరిష్కారా నికి కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో శాలువాహన సంఘం మండల అధ్యక్షుడు వంగపల్లి పరశురాములు, నాయకులు వంగపల్లి దేవరాజ్, భూమలింగం, మల్లేశం,బాలయ్య, రామచంద్రం,రాము నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గురుకుల విద్యార్థుల పై ప్రభుత్వం నిర్లక్ష్యం వీడాలి

## - బిఆర్ఎస్వి రాష్ట్ర కార్యదర్శి గురుకుల బాట జిల్లా ఇంచార్జీ ఆవాల హరిబాబు



**సూర్య, హుజురాబాద్**

రేపటి పౌరులు విద్యనభ్యసించే గురుకులాల సమస్యలపై కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తుందని గురుకుల బాట జిల్లా ఇంచార్జీ బిఆర్ఎస్వి రాష్ట్ర కార్యదర్శి ఆవాల హరిబాబు అన్నారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ పార్టీ ఆదేశాల మేరకు గురుకుల బాట కార్యక్రమం నవంబర్ 30 నుండి డిసెంబర్ 8 వరకు నిర్వహించామని అన్నారు. కరీంనగర్ జిల్లాలోని నాలుగు నియోజకవర్గాల్లో తమ కమిటీ గురుకుల పాఠశాలలను సందర్శించి అక్కడి సమస్యలను తెలుసుకున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ద్వారా గురుకులాలలో ఉన్న అనేక సమస్యలను బిఆర్ఎస్వి నాయకులు గుర్తించడం జరిగిందని, ఆ వివరాలను నివేదిక రూపంలో ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ నేతృత్వంలో వేసిన కమిటీకి అందజేస్తాం అని తెలిపారు. ఈ విద్యా సంవత్సరం మొదలై ఆరు నెలలు గడుస్తున్న నేటికీ హాస్టల్ విద్యార్థులకు పుస్తకాలు, బెడ్ మీదకు షీట్స్, డ్రెస్సులు, కనీస వసతులు విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం అందించకపోవడం బాధాకరంమని, గురుకుల విద్యార్థులకు చలి కాలంలో కూడా దుప్పట్లు ఇవ్వకుండా పేద విద్యార్థులపై రేవంత్ రెడ్డి ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తుందని అన్నారు. గత ప్రభుత్వ హయాంలో గురుకులాలకు సన్న బియ్యం నీ పంపిణీ చేస్తే నేడు కొన్ని చోట్ల దొడ్డు బియ్యం పంపిణీ జరుగుతుందని విషయాన్ని గుర్తించామని అన్నారు. కొన్ని చోట్ల మెనూ సరిగా అమలు చేయడం లేదని వారికి ఇచ్చే పౌష్టికాహారంలో సరిగా అందివ్వడం లేదని విద్యార్థులు మా దృష్టి తీసుకువచ్చారని ఆయన తెలిపారు. భోజనం సరిగా లేదని విషయాన్ని, నేటికీ కాస్మోటిక్స్ అందలేదని, అనేకమైన అంశాలను విద్యార్థులు వారి తల్లిదండ్రులు మా దృష్టికి తీసుకువచ్చారని, గురుకులల్లో సరైన డ్రైనేజీ వ్యవస్థ లేక ఇంకుడు గుంతల ద్వారా స్టోర్ అయిన వాటర్ ద్వారా పాఠశాల ప్రాంగణంలో దుర్వాసనతో అనేక గురుకులాలు నడుస్తున్నాయి, దీనిపై ప్రభుత్వం దృష్టి సారించాలని కోరుతున్నామని, అనేక చోట్ల అద్దె భవనాలు కొనసా గుతున్న పాఠశాలలకు సరైన సమయంలో భత్యాలను ఇవ్వకపోవడం వల్ల యజమానులు స్కూళ్లకు తాళాలు వేస్తున్నారని అన్నారు. మోడల్ స్కూల్ లో వంట గదులు పర్మనెంట్ బిల్డింగ్ లేక బయటనే చేస్తున్నారని, అదే విధంగా వాటికి ఉపయోగించే మిషన్ భగీరథతో వచ్చిన వాటర్‌ను ఉపయోగించడం ద్వారా విద్యార్థులకు పెట్టే భోజనంలో రంగు మారుతుందని గుర్తించా మని, అలాంటి సమస్యలను పరిష్కరించాలని కోరుతున్నాను అన్నారు. వెంటనే విద్యాశాఖ మంత్రిని నియమించాలని డిమాండ్ చేశారు. జిల్లాలో ఉన్నటువంటి సంక్షేమ హాస్టల్ లో నాణ్యమైన భోజనాన్ని, అన్ని రకాల కాస్మోటిక్స్ ను వెంటనే అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో హరీష్ వర్మ, అనిల్, భరత్, అరవింద్, శ్రీకాంత్, కౌశిక్, హరీష్, సాగర్, భూపతి, పృథ్వీ తదితరులు పాల్గొన్నారు.

### నియోజకవర్గ యువజన కాంగ్రెస్
## ప్రధాన కార్యదర్శిగా రమేష్ యాదవ్

**సూర్య, జమ్మికుంట రూరల్**



హుజురాబాద్ నియోజకవర్గం యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా జమ్మికుంట మండలంలోని మడిపల్లి గ్రామానికి చెందిన చెన్నవేన రమేష్ యాదవ్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనపై నమ్మకంతో హుజురాబాద్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా నా ఎన్నికకు సహకరించిన జిల్లా మంత్రులు పొన్నం ప్రభాకర్ గౌడ్, దుద్దిల్ల శ్రీధర్ బాబు, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, కాంగ్రెస్ పార్టీ హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జీ వొడితల ప్రణవ్, యువజన కాంగ్రెస్ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న అభివృద్ధి పనులను, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్తానని ఆయన తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని ఆయన ఈ సందర్భంగా తెలిపారు.

## నేడు పెద్దపాపయ్యపల్లిలో ఉచిత నేత్ర వైద్య శిబిరం

**సూర్య, హుజురాబాద్ రూరల్**

హుజురాబాద్ మండలం పెద్ద పాపయ్య పల్లి గ్రామంలో జయన్న ఫౌండేషన్ ఆధ్వర్యంలో హైదరాబాద్ శంకర కంటి ఆసుపత్రి వైద్యులచే నేడు ఉచిత నేత్ర వైద్య శిబిరం ఏర్పాటు చేసినట్లు జయన్న ఫౌండేషన్ చైర్మన్ గుడిపాటి జయపాల్ రెడ్డి తెలిపారు. మాజీ ఎంపీటీసీ సభ్యురాలు గుడిపాటి సరితతో కలిసి ఆయన మాట్లాడుతూ హుజురాబాద్ మండలంలోని ఏ గ్రామానికి చెందిన ప్రజలైన కంటి సమస్యలతో బాధపడుతుంటే వారి సమస్యలు పరిష్కరించడం కోసమే మండలంలోని అన్ని గ్రామాల్లో ఉచిత నేత్ర వైద్య శిబిరాలను ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ప్రజలు ఎలాంటి కంటి సమస్యలున్న వైద్య శిబిరంలో ఉచితంగా పరీక్షలు నిర్వహించుకోవచ్చని, అవసరమైన వారికి ఉచితంగా శస్త్ర చికిత్సలు జరపడం జరుగుతుందని ఆయన తెలిపారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

**సూర్య తిమ్మాపూర్**



కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం మొగిలిపాలెం గ్రామంలో ఇటీవల మరణించిన దీకొండ రామకృష్ణ కుటుంబాన్ని పరామర్శించి ఐదువేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందించిన మొగిలిపాలెం మాజీ సర్పంచ్ సుస్మిత రమణారెడ్డి తిమ్మాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మోరపల్లి రమణారెడ్డి ఈ కార్యక్రమంలో చిన్నబోయిన రవి,మొగిలిపాలెం గ్రామ కాంగ్రెస్ పార్టీ శాఖ అధ్యక్షులు జొన్న గడ్డల లింగయ్య, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు నక్క మొండయ్య, చిన్నబోయిన స్వామి,అబ్దుల్ రజాక్,గ్రామ యూత్ అధ్యక్షులు జక్కుల శ్రీనివాస్, సారంగపాణి, నాంచారి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కు పంపిణి

**సూర్య కొత్తపల్లి**



కొత్తపెల్లి పట్టణంలోని ఎనిమిదో వార్డు కౌన్సిలర్ రాంబాబు ఆధ్వర్యంలో సీఎంఆర్ఎఫ్ 29500 చెక్కును లబ్ధిదారునికి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎంఆర్ఎఫ్ చెక్కు మంజూరుకు కృషి చేసిన కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రసాద్‌కు ట్రైబ్లెజర్ అవార్డు

**సూర్య, హుజురాబాద్**




విద్యారంగంలో మూడు దశాబ్దాలుగా అనేక సేవలందిస్తున్న హుజురాబాద్ పట్టణానికి చెందిన వివేక వర్ధని హై స్కూల్ అధినేత మాడిశెట్టి ప్రసాద్‌కు బ్రెయిన్ ఫీడ్ సంస్థ ఆదివారం ప్రతిష్టాత్మకమైన ట్రై బ్లెజర్ అవార్డును అందజేశారు. హైదరాబాద్ హైటెక్స్ లో జరిగిన కార్యక్రమంలో ఈ అవార్డును ఆయనకు అందచేశారు. ప్రసాదుకు అవార్డు రావడం పట్ల పలువురు విద్యావేత్తలు అభినందించారు.

## తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



కరీంనగర్ 24.వ డివిజన్ అంబేద్కర్ నగర్ వాటర్ ట్యాంకు కూడలిలో తెలుగుదేశం పార్టీ డివిజన నాయకులు తుంగ బాబురావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సభ్యత్వ నమోదు కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ మాజీ ఇంచార్జీ కళ్యాడపు ఆగయ్య ఆధ్వర్యాన తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించడంజరిగినది. ఈసందర్భంగా కళ్యాడపు ఆగయ్య మాట్లాడుతు తెలుగుదేశం పార్టీ సభ్యత్వం పొందిన పార్టీ కార్యకర్తల తోపాటు నూతనంగా పార్టీ సభ్యత్వం పొందిన వారందరికి గతంలో ఉన్న ప్రమాద బీమ ను రెండు లక్షల నుండి ఐదు లక్షల వరకు ప్రమాద బీమా సౌకర్యాన్ని ఏర్పాటు చేయడం జరిగినది ఈది 100.రూ చెల్లించి సభ్యత్వం పొందిన వారికి 2024.నుండి,2026.వరకు ఉంటుందని అనుకొని ప్రమాదం సంభవిస్తే వారి కుటుంబానికి అండగా వుంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పార్టీ ముఖ్యనాయకులు. కళ్యాడపు ఆగయ్య, తుంగ బాబురావు, పొత్తుల రమేష్, వెల్మల లక్ష్మణ్ రావు, పాలపు శ్రీనివాస్, పొత్తుల రాజేష్, కొ మాటి హన్మంతు, తడుకపెల్లి, కనుకయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మార్పిఎస్ అధ్యక్షునికి ఘన సన్మానం

**సూర్య తిమ్మాపూర్**



కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండల ఎమ్మార్పిఎస్ అధ్యక్షులుగా ఇటీవల నియామకమైన అలవాల సంపత్ ను న్యాయవాది,బీజేపీ మండల అధ్యక్షులు సుగుర్తి జగదీశ్వరాచారి శాలువాతో సన్మానం చేసి, మిఠాయిల పంపిణి నిర్వహించారు.ఆదివారం రామక్రిష్ణకాలనీ లోని బీజేపీ మండల అధ్యక్షుని నివాసంలో నిర్వహించిన కార్యక్రమంలో గ్రామంలోని కార్యకర్తలు పాల్గొన్నారు. ఎస్సీ వర్గీకరణ విషయంలో కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఆర్డినెన్స్ జారీచేసి మాదిగ జాతికి న్యాయం చేసేలా పోరాడేందుకు ఎల్లవేళలా సహకరిస్తానని పేర్కొన్నారు.30 ఏళ్లుగా వర్గీకరణ కోసం పోరాడుతున్న మంద కృష్ణ పోరాటానికి కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం ఊరట కల్పించిందని పేర్కొన్నారు.జాతి ప్రయోజనాల దృష్ట్యా సహకరించిన పార్టీలకు ప్రజలు మద్దతుగా ఉండాలని కోరారు.మండల వ్యాప్తంగా ఎమ్మార్పిఎస్ కమిటీలను బలోపేతం చేసి,ప్రభుత్వాలు ఇచ్చే సంక్షేమ పలాలకోసం పోరాడాలని అన్నారు. ఎమ్మార్పిఎస్ ముఖ్య నాయకులు అలవాల అనిల్, దావు అనిల్, రమేష్,శ్రీనివాస్,తడ్కపల్లి సాయి,వంశీ,అజయ్, సంపత్ తదితరులు సన్మాన కార్యక్రమంలో పాల్గొన్నారు.

## అనాధ పిల్లల మధ్య జన్మదిన వేడుకలు

**సూర్య, హుజురాబాద్**

అనాధ పిల్లల మధ్య తన జన్మదినాన్ని హుజురాబాద్ మాజీ ఎంపీటీసీ, బిఆర్ఎస్ నాయకురాలు కొయ్యడ శ్రీదేవి ఆదివారం జరుపుకున్నారు. 50 మంది పేదలకు, అనాధ పిల్లలకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ గందే రాధిక, కౌన్సిలర్లు ప్రతాప తిరుమల్ రెడ్డి, అపరాధ ముత్యం రాజు, మొలుగు సృజన, రమాదేవి, కేసిరెడ్డి లావణ్య, శంతన్ రెడ్డి, మంజుల, కొండ్ర జీవిత తదితరులు పాల్గొన్నారు.

## గౌడ సంఘం మండల అధ్యక్షులుగా చర్లపల్లి రమేష్ గౌడ్

**సూర్య, వీణవంక**



వీణవంక గౌడ సంఘం మండల అధ్యక్షులుగా చర్లపల్లి రమేష్ గౌడ్ ను నియమిస్తూ తెలంగాణ గౌడ సంఘం జిల్లా అధ్యక్షులు తాళ్లపల్లి రమేష్ గౌడ్ తెలిపారు. గౌడ సంఘాన్ని గ్రామస్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు పటిష్ట పరచడానికి కృషి చేయాలని వారు ఆకాంక్షించారు.

## షాద్ నగర్ ఎమ్మెల్యే పై క్రిమినల్ కేసు నమోదు చేయాలి

**సూర్య, వీణవంక**



వెలమ జాతిని కించపరిచి మాటాడిన షాద్ నగర్ ఎమ్మెల్యే సభ్యత్వన్ని రద్దు చేసి క్రిమనల్ కేసు నమోదు చేయాలని పలువురు వెలమ కులస్తులు డిమాండ్ చేశారు. వీణవంక మండలంలోని బేతిగల్ గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పలువురు వెలమ కులస్తులు మాట్లాడుతూ షాద్ నగర్ ఎమ్మెల్యే అధికార కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేగా ఉండి వెలమ జాతిని కించపరిచేటువంటి విధంగా మాట్లాడడం సమంజసం కాదని, నేటి సమాజంలో ప్రజల ద్వారా ఎన్నుకున్న ప్రజా ప్రతినిధి అన్ని వర్గాల ప్రజలకు అందుబాటులో ఉండడమే కాకుండా సముచిత స్థానం కల్పించుతూ అన్ని వర్గాలతో సమిష్టిగా మాట్లాడి మంచిగా ఉండాల్సిన తరుణంలో ఎమ్మెల్యే చేసిన వ్యాఖ్యలు వెలమ కులస్తులను తీవ్రంగా బాధించాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వీణవంక మండల వెలమ సంఘం అధ్యక్షులు పాపారావు, ఉపాధ్యక్షులు గొట్టిముక్కుల రవీందర్ రావు, కొక్కిరాల సంపత్ రావు, ప్రధాన కార్యదర్శి వీరమనేని సంపత్ రావు, తక్కలపల్లి సంపత్ రావు, గొట్టిముక్కుల సంపత్ రావు, గొట్టిముక్కుల రాజేశ్వర్ రావు, కొక్కిరాల శ్రీనివాస్ రావు, కొక్కిరాల వేణు గోపాల్ రావు, మసాడి చొక్కారావు, రాజేశ్వర్ రావు, పడిదల ఆగరావు, కొక్కిరాల స్వామి, రాజేశ్వర్ రావు, రంగారావు, యుగేందర్ రావుతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## జన్మదిన వేడుకల్లో పాల్గొన్న మాజీ వైస్ ఎంపీపీ

**సూర్య తిమ్మాపూర్**




కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి తాళ్లపల్లి కిరణ్ గౌడ్ రజిత కుమారుడు వేదాన్స్ గౌడ్ మొదటి జన్మదినం సందర్భంగా ముంజంపెల్లి కె ఎస్ ర్ ఫంక్షన్ హాల్లో ఆదివారం జరిగిన జన్మదిన వేడుకలలో ముఖ్య అతిథులుగా తిమ్మాపూర్ మండల మాజీ వైస్ ఎంపీపీ శ్రీ తుమ్మనపల్లి శ్రీనివాస్ రావు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎస్ ఎల్ గౌడ్, జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు మల్యాల సుజిత్ కుమార్, వసంత వల్లి ఇనుకొండ బుచ్చిరెడ్డి, మన్నెంపల్లి గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు తూముల శ్రీనివాస్ నాయి, మండల్ ,గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ట్రస్మా సంఘాన్ని స్థాపించి ఎన్నో సేవా కార్యక్రమలు చేశాను

## - పట్టభద్రుల ఇండిపెండెంట్ అభ్యర్థి యాదగిరి శేఖర్ రావు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



ట్రస్మా సంఘాన్ని స్థాపించి అప్పటినుండి ఇప్పటివరకు ఎన్నో సేవా కార్యక్రమలు చేశానని పట్టభద్రుల ఇండిపెండెంట్ అభ్యర్థి యాదగిరి శేఖర్ రావు అన్నారు. కరీంనగర్ లోని స్థానిక సెయింట్ పాల్ స్కూల్ పట్టభద్రుల ఓటు అవగాహనా కార్యక్రమంలో పాల్గొని మద్దతు కోరారు. కరీంనగర్ లోని లోకల్ పట్టభద్రులు 100 మందితో సమావేశం అయి మద్దతుకోరడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టభద్రుల సమస్యలను అడిగి తెలుసుకుని సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. ఫీజ్ రియంబర్స్మెంట్ విడుదల కాక చాలా కళాశాలలు మూతపడ్డాయని ఫీజు రియంబర్స్మెంట్ విడుదలకు కృషి చేస్తానని అన్నారు. 22 సంవత్సరాలుగా ప్రజాసేవ ప్రజా సమస్యల కొరకు పనిచేస్తున్నానని అన్నారు. ముఖ్యంగా కరోనా టైంలో గురుదక్షిణ పేరుతో ప్రైవేట్ విద్యాసంస్థల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు 2000 రూపాయలు, 25 కిలోల బియ్యం ఇప్పించానని అన్నారు. అన్ ట్రైనింగ్ టీచర్స్ కోసం కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి ట్రేనింగ్ ఇచ్చేలా కృషి చేసానని అన్నారు. పట్టభద్రుల తరపున ప్రశ్నించే గొంతుకనవుతానని ప్రభుత్వానికి పట్టభద్రులకు మధ్య వారధిగా ఉండి పట్టభద్రుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అన్నరు. ప్రైవేట్ పాఠశాలల ద్వారా ఎంతోమంది ఉన్నతులుగా తీర్చిదిద్దుతున్న వారికి సంరక్షణ చట్టం లేక తీవ్ర ఇబ్బందులు గురవుతున్నారని అన్నారు. ముఖ్యంగా ప్రైవేట్ విద్యాసంస్థల్లో పని చేస్తున్న ఉపాధ్యాయులకు ఇన్సూరెన్స్ మరియు హెల్త్ కార్డులకై కృషి చేస్తానని అన్నారు. పట్టభద్రుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని వారి అభివృద్ధి ధ్యేయంగా మీ ముందుకు వస్తున్నానని ఎమ్మెల్సీగా కాదు మీకు సేవ చేసే సేవకుడిగా వస్తున్నాను అని అన్నారు. కనీస వేతన చట్టం అమలకు కృషి చేస్తానన్నారు. గ్రంథాలయాల బలోపేతం చేస్తాను అన్నారు ఈరోజుల్లో గ్రంథాలయాలను సరైన వసతులు లేక పోటీ పరీక్షలకు ప్రిపేర్ అయ్యేవారు చాలా ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. ఆశీర్వదించండి అభివృద్ధి చేస్తాను పాలకుడిగా కాదు సేవకుడిగా మీ ముందుకు వస్తున్నానని అన్నారు. ఈకార్యక్రమం అనంతరం హన్మకొండ, హుజురాబాద్ లో వివాహ కార్యక్రమంలకు హాజరై నూతన వాదువరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమం అనంతరం జమ్మికుంటలో ఇటీవల మరణించిన విద్యోదయ కరస్పాండెంట్ రామస్వామి వరి కుటుంబ సభ్యులను కలిసి పర్మర్శించారు. మొట్లపల్లి లో న్యూ జయభారతి రాఘపతి రెడ్డి మాతృవియోగము కావడంతో వారి ఇంటికి వెళ్ళి పర్మర్శించారు. ఈ కార్యక్రమం లో ప్రయివేట్ స్కూల్స్ యజమానులు పుల్లూరి సంపత్ రావు, ప్రతాప్ రెడ్డి, సుధాకర్ రావు, కృష్ణారెడ్డి, ఇంద్ర సేనరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రుణమాఫీలో కేంద్రం బాధ్యతలను విస్మరించడం తగదు

## - ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి

**సూర్య జగిత్యాల**



రైతులకు రుణమాఫీ చేసే విషయంలో ఒక రాష్ట్రానికే బాధ్యత ఉంటుందా, కేంద్రానికి బాధ్యతలేదా అని పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్‌రెడ్డి కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఆదివారం జీవన్ రెడ్డి జగిత్యాలలోని ఇందిరభవన్‌లో విలేకరుల తో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ పాలన విజయవంతంగా సంవత్సర కాలం పూర్తి చేసుకున్న సందర్భంగా రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలుతెలియజేశారు. అనంతరం మాట్లాడుతూ యూపీఏ హయంలో రుణ మాఫీ విషయంలో కేంద్రమే బాధ్యత తీసుకుందని కానీ బీజేపీ ప్రభుత్వం తన భాధ్యతల నుంచి తప్పుకుంటుందని ఆయన విమర్శించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం తెలంగాణా తల్లి విగ్రహం రాచరిక వ్యవస్థకు అద్దం పట్టేలా రూపొందించారని దాని స్థానంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం రైతు బిడ్డను పోలి ఉండేలా తెలంగాణ తల్లి విగ్రహాన్ని రూపొందించామని చెప్పారు. దేశంలో ఎక్కడ లేని విధంగా 200 యూనిట్ల ఉచిత కరెంటు, మహిళలకు ఉచిత బస్సు రవాణా సౌకర్యం, 500లకే సిలిండర్ పంపిణీ చేయడం జరుగుతుతుందన్నారు. ఈ పథకాల అమలుకు కోసం పది వేల కోట్లు రాష్ట్రం ప్రభుత్వం రాయితీ వెచ్చించిందని జీవన్ రెడ్డి వివరించారు. తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటు విషయంలో భారాస మిర్రలు తగవన్నారు. తెలంగాణ తల్లి అనేది సామాన్యుల తల్లి అన్ని వర్గాలకు అనుకూలంగా ఉందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని నియోజకవర్గాల్లో రెసిడెన్షియల్ స్కూళ్లలో సొంత భవనాలు కట్టించే కార్యక్రమం చేపట్టిందన్నారు. రైతులు పండించిన సన్న రకం వరికి మద్దతు ధరతో పాటు 500ల బోనస్ ఇస్తున్న రాష్ట్రం దేశంలో ఏ రాష్ట్రంలోను ఇవ్వడం లేదన్నారు. ఈ సమావేశంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు కొత్త మోహన్, జగిత్యాల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గాజంగి నందయ్య, జిల్లా యూత్ కాంగ్రెసు అధ్యక్షులు బీరం రాజేష్, బండ శంకర్, కౌన్సిలర్లు దుర్గయ్య, నక్క జీవన్, జగిత్యాల మండల కాంగ్రెస్ అధ్యక్షుడు జున్ను రాజేందర్, గుండా మధు, జగిత్యాల పట్టణ యూత్ కాంగ్రెసు అధ్యక్షులు తాటిపర్తి పరిక్షిత్ రెడ్డి, నాయకులు గాజుల రాజేందర్, ధర రమేష్ బాబు, ఎన్నం మదూకర్ రెడ్డి, నల్ల స్వామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సమస్యలు చెప్పుకోవడం కాదు-మనమే పరిష్కరించుకుందాం...

## - ఆత్మీయ సమ్మేళనంలో ఎమ్మెల్సీ అభ్యర్థి పులి ప్రసన్న హరికృష్ణ

**సూర్య సిరిసిల్ల టౌన్**



2007 నుంచి శాసన సభ ఎన్నికల్లో ఓడిపోయిన వారు ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేసి గెలవడం ఆనవాయితీగా వస్తుందనీ, ఎన్నికల్లో నన్ను గెలిపిస్తే పట్టభద్రుల ఎమ్మెల్సీ పేరు ప్రతిరోజు వినబడేలా చేస్తానని పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి పులి ప్రసన్న హరికృష్ణ అన్నారు. మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్, కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న పులి ప్రసన్న హరికృష్ణ ఆత్మీయ సమ్మేళనం ఆదివారం సిరిసిల్ల కళ్యాణ లక్ష్మి గార్డెన్ లో నిర్వహించారు. మొదటగా సిరిసిల్ల మానేరు బ్రిడ్జి నుండి గార్డెన్ వరకు భారీ బైక్ ర్యాలీ చేపట్టారు. అనంతరం జరిగిన సమావేశంలో ప్రసన్న హరికృష్ణ మాట్లాడుతూ నేను తీసుకున్న నిర్ణయం చిన్నది కాదు. మీరందరు కలిస్తే నా గమ్యానికి చేరుకోవడం సులభం అన్నారు. ఎంతకాలం బ్రతికాం అన్నది ముఖ్యం కాదు, బ్రతికినంత కాలంలో సమాజానికి ఏం చేశామన్నది ముఖ్యమని అన్నారు. శాసనసభ లో రూపొందించిన బిల్లు సమాజానికి అవసరమా లేదా అనే చర్చ శాసన మండలిలో జరగాలే కానీ ప్రస్తుత రాజకీయాల్లో అది జరగడం లేదని గుర్తుచేశారు. 2007 నుంచి శాసన సభ ఎన్నికల్లో ఓడిపోయిన వారు ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేసి గెలవడం ఆనవాయితీగా వస్తుందనీ దీనికి చరమగీతం పాడి పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో యువకుడి నైనా తనకు అవకాశం ఇవ్వాలని కోరారు. పార్టీలకు అతీతంగా నన్ను ఒక కుటుంబ సభ్యునిగా భావించి మీరందరూ తలుచుకొని నన్ను పట్టభద్రుల ఎమ్మెల్సీగా గెలిపించాలని కోరారు. సిరిసిల్ల జిల్లా బిడ్డగా మీరందరు నన్ను ఆదరించి శాసన మండలికి పంపాలని కోరారు. గత 14 సంవత్సరాలు గా నిరుపేద నిరుద్యోగులకు తన వంతు సహాయ సహకారాలు అందిస్తూ ముందుకు సాగుతున్నానని, ఈ ఎన్నికల్లో తాను విజ్ఞానాన్ని మాత్రమే పంచుతానని మద్యం పంచనని ప్రసన్న హరికృష్ణ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఉద్యోగులు టీవీ లక్ష్మణరావు, గాజుల ప్రతాప్, ఆకునూరి శంకరయ్య, రామరాజు, వంశీకృష్ణ, దండు వినోద్, డాక్టర్ రాజన్న, శ్రీనివాస్ పాల్గొన్నారు.



# అకాల వర్షం రైతుల పాలిట శాపం

## - అన్నదాతల పై ప్రకృతి కన్నెర్ర

**సూర్య ఎండపల్లి**

ఆరుగాలం కష్టపడి పండించిన పంటలు, కోతకు వచ్చిన సమయంలో ప్రకృతి రైతుల పై కన్నెర్ర చేసింది. పంట చేతికి వచ్చిన సమయంలో అకాల వర్షానికి ధాన్యం కోనుగోలు కేంద్రాలలో ఉన్న ధాన్యం తడిసి ముద్దైంది. కనీసం పెట్టుబడి పెట్టిన పెట్టుబడి వచ్చే పరిస్థితి లేదని రైతన్న కంటనీరు పెడుతున్నారు. ఇప్పటికే చీడపురుగులు కారణంగా అప్పులు చేసి పెట్టుబడిపెట్టి పండించిన ధాన్యం అకాల వర్షంతో నష్టాన్ని చేకూర్చిందని అన్నదాత ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. శనివారం మండల వ్యాప్తంగా కురిసిన వర్షానికి కోతకు వచ్చిన వరి, మొక్కజొన్న నేలకు ఒరిగింది. పత్తి తడిసి నల్లగా మారింది. వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ఆరబోసిన వడ్లు తడిసి వరదకు వారి ధాన్యంలో మట్టి కలిసి ముద్ద అయ్యాయని రైతులు వాపోయారు. అనుకోకుండా వచ్చిన వర్షాల కారణంగా రైతులు నష్టపోయారు. ప్రభుత్వమే తమను ఆదుకోవాలని రైతులు వేడుకుంటున్నారు.



# చందా న్యూరో అండ్ ట్రామా కేర్ సెంటర్‌ను

## ప్రారంభించిన ఎమ్మెల్యే గంగుల కమలాకర్

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

కరీంనగర్ నగరంలోని జగిత్యాల రోడ్డులో ఆధునిక వైద్యసదుపాయాలతో ఏర్పాటు చేసిన చందా న్యూరో అండ్ ట్రామా కేర్ సెంటర్‌ను కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గంగుల కమలాకర్ మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో నాణ్యమైన వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా ఆసుపత్రి స్థాపించబడింది న్నారు. ఇది కరీంనగర్ ప్రజల కోసం మరింత మేలు చేస్తుందని పేర్కొన్నారు. హైదరాబాద్ తరహా వైద్య సేవలు చందా న్యూరో ట్రామా కేర్ లో అందుబాటులో ఉన్నాయని ఇది కరీంనగర్ ప్రజలతో పాటు ఉత్తర తెలంగాణ ప్రజలకు ఉపయోగకరంగా ఉంటుందన్నారు. ప్రముఖ న్యూరో సర్జన్ డాక్టర్ చందా శ్రీనివాసరావు, ప్రముఖ రేడియాలజిస్టు డాక్టర్ కలువ లీలా శర్వాణి, మాట్లాడుతూ, "ఆధునిక వైద్య పరికరాలతో సహా క్లిష్టమైన న్యూరో ఆపరేషన్లకు కూడా చేస్తామని తెలిపారు. రోగుల ఆరోగ్య సేవల కోసం ఈ ఆసుపత్రిని ప్రత్యేకంగా రూపొందించాం అని తెలిపారు. అతిథులను ఆసుపత్రి నిర్వాహకులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ సునీల్ రావు , బీఆర్ఎస్ నగర శాఖ అధ్యక్షులు చల్ల హరిశంకర్, రాష్ట్ర ఐఎంఏ అధ్యక్షుడు డాక్టర్ పి. కిషన్, జిల్లా ఐఎంఏ అధ్యక్షుడు డాక్టర్ ఎనమల్ల నరేష్, డాక్టర్ రఘురామన్, ఆవోపా అధ్యక్షుడు కట్కూరి సుధాకర్, కార్పొరేటర్ వంగల శ్రీదేవి పవన్, రాపర్తి విజయ, బండా సుమ రమణారెడ్డి, ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు కన్న కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# కొనసాగుతున్న సిఎం కప్ క్రీడలు

**సూర్య హుజురాబాద్**



హుజురాబాద్ పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైదానంలో ఆదివారం సిఎం కప్ క్రీడల్లో భాగంగా రెండో రోజు ఖోఖో క్రీడలు ప్రారంభమయ్యాయి. హుజురాబాద్ అర్బన్ క్రీడల కోసం మున్సిపల్ పరిధిలో ఉన్న పాఠశాలల విద్యార్థిని, విద్యార్థులకు ఈ క్రీడలను నిర్వహిస్తున్నట్లు ఎస్జిఎఫ్ కన్వీనర్ సొల్లు సారయ్య తెలిపారు. కాగా ఆదివారం బాలబాలికలకు ఖోఖో అంశంలో పోటీలు నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రేణుక, భాగ్యలక్ష్మి, సొల్లు అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

### వేదోచ్ఛారణ మధ్య ఘనంగా పూర్ణాహుతితో

# ముగిసిన అల్ఫోర్స్ శ్రీ శత చండీ మహాయాగం

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

అమ్మవారిని పూజించడం పూర్వజన్మ సుకృతమని మరియు అమ్మవారిని కొలిచిన వారికి తలచిన వారికి  అన్ని రకాలుగా శుభఫలాలు సిద్ధిస్తాయని తద్వారా వారు అష్టైశ్వర్యాలు పొందుతారని ప్రముఖ ఆధ్యాత్మిక గురువు సద్గురు శ్రీ విశ్వయోగి శ్రీ విశ్వం జి మహారాజ్  అల్ఫోర్స్ విద్యా సంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డితో కలిసి స్థానిక కొత్తపల్లి లోని స్థానిక ఇ-టెక్నో స్కూల్ ప్రాంగణంలో గత మూడు రోజులుగా వైభవంగా నిర్వహిస్తున్నటువంటి చండీయాగం సమస్త మహోత్సవంలో ముఖ్య అతిథిగా హాజరై పూర్ణాహుతి కార్యక్రమానికి విచ్చేసి భక్తుల ఉద్దేశించి  వారు మాట్లాడుతూ భక్తులకు అన్ని రకాలుగా వరాలు ఇచ్చేటటువంటి తల్లి చండీమాత అని, సమాజంలో శాంతియుత వాతావరణం కల్పించేది చండీమాత అని గుర్తు చేస్తూ ప్రతి ఒక్కరూ భక్తపార్వస్యాన్ని పెంపొందించుకోవాలని సామరస్యాన్ని పాటిస్తూ ప్రేమ ఆప్యాయతను పెంపొందించుకొని అమ్మవారిని కొలవాలని వారు ఉపదేశించారు. నేటి సమాజంలో సమయ భావం వలన చాలామంది ఆధ్యాత్మిక చింతనను కోల్పోతున్నారని ఇది చాలా  విచారకరమని తెలియజేస్తూ ప్రతి ఒక్కరూ సమయాన్ని కేటాయిం చుకొని వారి జీవితంలో అపూర్వఘట్టాలను పయనించాలంటే అమ్మవారిని కొలవాల్సిందేనని వారు ఘంటాపదంగా చెప్పారు అల్ఫోర్స్ విద్యా సంస్థల్లో విద్యావేత్త నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఇటువంటి కార్యక్రమాలను



నిర్వహించడం చాలా హర్షించదగ్గ విషయమని విద్యారంగంలో రాణిస్తున్నటువంటి వారికి ఆ చండీమాత యొక్క కృపా కటాక్షములు వారికి, వారి పరివారానికి , వారి సంస్థల్లో పనిచేస్తున్నటువంటి సిబ్బందికి ఎల్లప్పుడు కూడా అధికంగా సిద్ధించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నారని వారు చెప్పారు. కరీంనగర్ జిల్లా ఎన్నో ఆధ్యాత్మిక కార్యక్రమాలకు కేంద్రమని మరియు ఆధ్యాత్మిక చింతన పెంపొందించి నటువంటి ఒక దిక్సూచి అని వారు కొనియా డారు ఇటువంటి కేంద్రంలో చాలా వైభవోపే తంగా మూడు రోజులుగా రుత్వికుల వేద గోశ మధ్య కార్యక్రమాన్ని సాంప్రదాయంగా  ఆచా రాన్ని పాటిస్తూ నిర్వహించడం చాలా గొప్ప విషయమని వారిని అభినందిస్తూ ప్రతి ఒక్కరు కూడా చండీమాతను ఆరాధించడం ఒక గొప్ప సాంప్రదాయంగా మలచుకొని అమ్మవారి కృపా కటాక్షములు పొందాలని వారు కోరారు. ఈ కార్యక్రమానికి సంధానకర్తగా నిలిచినటువంటి విద్యాసంస్థల అధినేత డాక్టర్ నరేందర్ రెడ్డి మాట్లాడుతూ అల్ఫోర్స్ లో ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం అమ్మవారి ఫలితమే అని అమ్మవారి ఇచ్చినటువంటి వరంగా భావిస్తున్నానని చెప్పారు.అమ్మవారిని కొలవడం అల్ఫోర్స్ విద్యాసంస్థల్లో చాలా గొప్ప విషయమని మా పరివారమే కాకుండా విద్యనభ్యసిస్తున్నటువంటి విద్యార్థుల్లో సైతం ఆధ్యాత్మిక భావనను పెంపొందిస్తూ వారిని ఆధ్యాత్మికత వైపు పయనించటట్టుగా కృషి చేస్తున్నామని చెప్పారు. విద్యా రంగంలో విజయాలు సాధించాలంటే ఎంపిక చేసుకున్నటువంటి రంగంలో సైతం విజయాన్ని సాధించాలంటే తప్పనిసరిగా అమ్మవారి దయ అవసరం అని గుర్తు చేస్తూ అమ్మవారిని ప్రతి సంవత్సరం ప్రతిరోజు చాలా గొప్పగా ఆరాధిస్తున్నామని వారు గుర్తు చేశారు ఈ కార్యక్రమాల నిర్వహణకు మమ్మల్ని వెన్నంటూ ఉండి ప్రోత్సహిస్తున్నటువంటి బ్రహ్మ వేదశ్రీ డాక్టర్ గర్రెపల్లి మహేశ్వర శర్మ గారికి ప్రత్యేకంగా అభినందించారు . చాలా విశేషంగా దేదిప్యమానంగా శోభయమానంగా వివిధ ద్రవ్యాలతో పుష్పాలతో చాలా గొప్పగా నిర్వహించినటువంటి చండీమాత మహాయాగానికి విచ్చేసినటువంటి ప్రతి ఒక్కరికి మరియు కార్యక్రమాన్ని జయప్రదం చేసినటువంటి ప్రతి ఒక్కరికి పేరుపేరునా హృదయపూర్వకంగా శుభాభినందనలు తెలియజేశారు.  ఈ కార్యక్రమ ంలో నగర పుర ప్రముఖులు మరి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి తీర్థ ప్రసాదాలను స్వీకరించారు కార్యక్రమంలో భాగంగా అతిథులకు మహోన్నతంగా సన్మానం నిర్వహించి వారి ఆశీర్వచనాలు విచ్చేసిన వారందరికీ అందజేశారు.

# సీనియర్ సిటీజన్లకు వరం రివర్స్ మార్టిగేజ్

**సూర్య జగిత్యాల**

సీనియర్ సిటిజెన్లకు పోషణ, ఆర్థికావసరాల కోసం రివర్స్ మార్టిగేజ్ ఒక వరం లాంటిదని తెలంగాణ అల్ సీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి, జగిత్యాల జిల్లా అధ్యక్షుడు హరి అశోక్ కుమార్ పేర్కొన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో సీనియర్ సిటీజన్స్ అస్సోసియేషన్ కౌన్సెలింగ్ సమావేశ మందిరంలో 'రివర్స్ మార్టిగేజ్ ' అనే వయోవృద్ధుల పోషణ కోసం బ్యాంకు నుండి అప్పు పొందే విషయంలో అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా హరి అశోక్ కుమార్ మాట్లాడుతూ వయో వృద్ధుల పోషణ రక్షణ సంక్షేమ చట్టం 2007నియమావళి 2011 మేరకు తల్లిదండ్రులను పట్టించుకోకుండా,



వారిని సంరక్షించకుండా ఉంటున్న వారి పిల్లలపై ఆ వృద్ధ తల్లిదండ్రులు సంబంధిత రెవెన్యూ డివిజన్ అధికారి అయిన ట్రిబ్యునల్ అధికారికి ఫిర్యాదు చేస్తే ఆ తల్లిదండ్రుల పేరిట పట్టా ఉన్న ఆస్తిని, బ్యాంకు లో రివర్స్ మార్టిగేజ్ చేయించి ప్రయోజనాలు పొందేలా చేస్తారన్నారు.ఆ వయోధికులయిన తల్లి దండ్రులు బతికున్నంత వరకు తగు పోషణ ఖర్చులు ఆ బ్యాంకు ద్వారా పొందే వీలుందని,ఆ తల్లిదండ్రుల మరణాంతరమే వారి వారసులు ఆ మరణించిన సీనియర్ సిటిజెన్లు తీసుకున్న అప్పును వడ్డీతో సహా బ్యాంకుకు చెల్లిస్తేనే ఆ వారసుల పేరిట బ్యాంకు ఆ ఆస్తిని బదిలీ చేస్తుందని ,ఆ వారసులు అప్పు చెల్లించడానికి నిరాకరిస్తే అప్పుడు ఆ బ్యాంకు వారు ఆ ఆస్తిని వేలం వేసి విక్రయించగా వచ్చిన డబ్బును అప్పు,వడ్డీ తీసుకొని మిగిలిన డబ్బులు ఆ వారసులకు అందజేస్తారని తెలిపారు.ఈ రివర్స్ మార్టిగేజ్ అప్పును ఆదాయం గా పరిగణించరని, కాబట్టి ఆదాయపు పన్ను చెల్లించాల్సిన అవసరం సంబంధించిన సీనియర్ సిటిజెన్స్ కు లేదని హరి అశోక్ కుమార్ వివరించారు. ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం, ఉపాధ్యక్షుడు పి.సి.హన్మంత రెడ్డి,సంయుక్త కార్యదర్శి దిండిగాల విఠల్, కోశాధికారి వేల్మల ప్రకాష్ రావు,నాయకులు సింగం భాస్కర్,యాకూబ్ హుస్సేన్, డివిజన్ల, మండలాల,గ్రామాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## కరీంనగర్ లో విజయవంతమైన డిజిటల్ మీడియా జర్నలిస్ట్ యూనియన్ కరీంనగర్  ఉమ్మడి జిల్లా ఆత్మీయ సమావేశం

**- సమావేశంలో భవిష్యత్తు కార్యాచరణకు పలు నిర్ణయాలు తీసుకున్న DMJU**

**సూర్య కొత్తపల్లి**

కరీంనగర్ ఉమ్మడి జిల్లా డిజిటల్ మీడియా సమావేశం కరీంనగర్లోని %=వీూ% భవనంలో నిర్వహించారు. సమావేశంలో ఉమ్మడి జిల్లాకు చెందిన నాలుగు కొత్తజిల్లాల నుండి వివిధ డిజిటల్ మీడియా ప్రతినిధులు హాజరైయి డిజిటల్ మీడియా బలోపేతానికి పలు సూచనలు, సలహాలు చేశారు,అలాగే హాజరయిన రాష్ట్ర కమిటీ సమక్షంలో కరీంనగర్ ఉమ్మడి జిల్లా కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు తదనంతరం రాష్ట్ర మరియు జాతీయ నాయ కులు మాట్లాడుతూ ప్రభుత్వాలు ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియాలను గుర్తించినట్లుగా





డిజిటల్ మీడియాను కూడా గుర్తించాలని కోరారు,అందుకు తగిన భవిష్యత్తు కార్యాచరణను ప్రకటించారు, ఇప్పుడు రాష్ట్రంలో, మరియు దేశంలో డిజిటల్ మీడియా ప్రభంజనం నడుస్తుందని, సామాన్య మానవులు ఎదురుకొంటున్న సమస్యలను ప్రభుత్వాలకు మరియు ప్రజలకు కళ్ళకు కట్టినట్లు ఎప్పటికప్పుడు చూపిస్తుందని, అందువలన ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించడంలో తమవంతు కర్తవ్యంగా ముందు ఉన్నది కాబట్టి ప్రజలు డిజిటల్ మీడియాను ఆధారిస్తున్నారని,కాబట్టి ప్రభుత్వాలు కూడా గుర్తించి డిజిటల్ మీడియాకు చట్టభద్దత కల్పించి అక్రీడేషన్ కార్డులతో పాటు ప్రభుత్వ స్కీములు వర్తింపజేయాలనీ కోరారు,ఈయొక్క కార్యక్రమంలో డిజిటల్ మీడియా వ్యవస్థపాక అధ్యక్షులు ముతేష్, జాతీయ నాయకులు ఏనుగు మల్లారెడ్డి, చందా శ్రీనివాస్,రాష్ట్ర అధ్యక్షులు రాజేంద్ర ప్రసాద్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొడ్డు అశోక్,సహాయ కార్యదర్శి సునిల్,రాష్ట్ర ఉపాధ్యక్షులు సయ్యద్ నిజాముద్దీన్, మంద వేణుగోపాల్,తదితరులు పాల్గొన్నారు.

## సీఎం సహాయనిధి చెక్కు అందజేసిన ఎమ్మెల్సీ

**సూర్య,రాయికల్**



మండలంలోని బోర్నపల్లి గ్రామానికి చెందిన గుగ్గిళ్ళ రాకేష్ యాదవ్ కు సీఎం సహాయనిధి ద్వారా మంజూరైన చెక్కును పట్టభద్రుల ఎమ్మెల్సీ టీ. జీవన్ రెడ్డి అందజేశారు.సీఎం సహాయనిధి పేద ప్రజలకు అండగా నిలుస్తున్నదని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కొయ్యడి మహిపాల్ రెడ్డి,కోడిపెల్లి ఆంజనేయులు,మ్యాకల రమేష్,తలారి రాజేష్, జలంధర్ రెడ్డి,గంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రెవెన్యూ అధికారుల నిర్లక్ష్యం.. దరఖాస్తులు ప్రత్యక్షం.

**సూర్య,రాయికల్**



ప్రజల నుండి దరఖాస్తులు తీసుకున్న అధికారులు వాటిని భద్రపరచాల్సి ఉండగా,విధుల పట్ల నిర్లక్ష్యం వహించడం తో ప్రజల దరఖాస్తులు కార్యాలయం బయట ప్రత్యక్షమైన సంఘటన రాయికల్ తహసిల్ కార్యాలయంలో వెలుగు చూసింది. రాయికల్ మండలంలో వివిధ గ్రామాల నుండి ప్రజలకు అవసరమైన కుల,ఆదాయ తదితర దరఖాస్తు పత్రములు స్వీకరించి,విచారణ జరిపి మండల తహసిల్దార్ సంతకాలతో కూడిన పత్రాలను కార్యాలయంలో భద్రపరచాల్సి ఉండగా,సంబంధిత అధికారుల నిర్లక్ష్యం వల్ల కుల, ఆదాయ తదితర దరఖాస్తు ఫారం లు కార్యాలయం బయట పడి వేయడంతో వాటిని పిల్లలు ఆట వస్తువులుగా భావించి రోడ్లపై పారవేయడంతో అటుగా వెళ్లిన ప్రజల కంట పడడంతో పాత్రికేయులకు సమాచారం ఇచ్చారు.పౌరుల యొక్క పత్రాలను రహస్యంగా భద్రపరచాల్సిన రెవెన్యూ అధికారులు నిర్లక్ష్యం వహించి, ప్రజల యొక్క ఆత్మ గౌరవం దెబ్బతినే విధంగా వారి సమాచారాన్ని ఇతరులకు తెలిపే విధంగా పత్రాలను బయట వేయడం పట్ల ప్రజలు అసహనం వ్యక్తం చేశారు.మండల మేజిస్ట్రేట్ కార్యాలయంలోనే దరఖాస్తు పత్రాలకు రక్షణ లేకపోతే ఎలా అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.ఇట్టి వ్యవహారంపై ఉన్నతాధికారులు స్పందించి విధుల పట్ల నిర్లక్ష్యం వహించిన వారిపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## విద్యుత్ షాక్ తో యువకుడి మృతి

**సూర్య వెల్గటూర్**



విద్యుత్ షాక్ తో యువకుడు మృతి చెందిన ఘటన వెల్గటూర్ మండలం కిషన్ రావుపేట గ్రామంలో ఆదివారం జరిగింది. ఎస్ఐ ఉమా సాగర్ తెలిపిన వివరాల మేరకు కిషన్ రావు పేట గ్రామానికి చెందిన పిట్టల రాజమొగిలి (35)నానమ్మ పిట్టల బీమక్క అనారోగ్యం తో మూడు రోజుల క్రితం మృతి చెందగా ఆదివారం కుటుంబ సభ్యులు మూడో రోజు కార్యక్రమం లో భాగంగా స్మశాన వాటిక వద్ద వెళ్లారు. వ్యవసాయ బావి కరెంట్ మోటార్ వద్ద స్నానాలు చేస్తుండగా రాజమౌళి అతని కుమారుడు రిశ్వంత్, తమ్ముడు మల్లేష్ కు మోటార్ పైపు నుంచి ఒక్కసారి గా కరెంట్ షాక్ రాగా వారి ఇద్దరినీ తప్పించ బోయి రాజమొగిలి విద్యుత్ షాక్ కు గురయ్యాడు. ఇది గమనించిన పిట్టల వీరేశం కరెంట్ ఫీజులు తీసాడు.షాక్ గురైన పిట్టల రాజమొగిలిని చికిత్స నిమిత్తం కరీంనగర్ హాస్పిటల్ కు తరలించగా తరలించగా వైద్యులు పరీక్షించి అప్పటికే మృతి చెందదని చెప్పారు.మృతుని భార్య పిట్టల సుమలత పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి పంచనామా నిర్వహించి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ ఐ తెలిపారు.

## శ్రీ సాయిరామ దేవాలయంలో దత్త జయంతి ఉత్సవాలు ప్రారంభం

**సూర్య -కోరుట్ల**



కోరుట్ల పట్టణంలోని రెండవ షిరిడిగా పేరుగాంచినశ్రీ సాయిరామ దేవాలయంలో దత్త జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని ఆదివారం ప్రారంభ మై 15 ఆదివారం వరకు  సామూహిక గురు చరిత్ర పారాయణ మహా యజ్ఞం ఘనంగా నిర్వహించనున్నట్లు ఆలయ కార్య నిర్వహణ అధికారి కే కాంతరెడ్డి తెలిపారు.ఇట్టి కార్యక్రమంలో భాగంగా మొదటి రోజు గణపతి పూజ పుణ్యాహవాచనము గోపూజ పంచగవ్య ప్రాచనము అష్టోత్తర శత (108) కలశ స్థాపన  అనగా లక్ష్మీ సమేత దత్తాత్రేయ స్వామి వారి అష్ట కలశ స్థాపన వాస్తు యోగిని నవగ్రహ  మంటపారాధన లక్ష్మీ గణపతి హోమము దత్తాత్రేయ స్వామి వారి హోమము మరియు 108 మంది భక్తులచేసామూహిక గురు చరిత్ర పారాయణం ప్రారంభం, దత్తాత్రేయ స్వామి వారికి, సాయినాథుని ఉత్సవమూర్తుల కు ప్రత్యేక ఫల పంచామృత పంచామృతాభిషేకములు నిర్వహించబడ్డాయని ఇట్టి కార్యక్రమంలో దేవాదాయశాఖ జగిత్యాల్ డివిజన్ పరిశీలకులు ఏం.రాజమౌలి పారాయణం చేయి భక్తులు సాయినాథుని భక్తులు పట్టణ పుర ప్రముఖులు , దేవాలయ అర్చక సిబ్బంది  పాల్గొన్నారు.

# దారి తప్పిన నాలుగో సింహం

## - నాకు సరే.. సార్ ఆసిస్తే డబ్బులు ఇస్తార - స్టేషనుకు వచ్చే మహిళలతో చాటింగ్ ఎలా.?

## - ఫ్రెండ్లీ పోలీస్ అంటే ఇదేనా..?

**సూర్య మల్లాపూర్**

సంపాదనే లక్ష్యంగా పెట్టుకుని కొందరు ఖాకీలు ఫిర్యాదు దారుల నుండి డబ్బులు వసూలు చేస్తుండటం తరచూ మామూలుగా మారింది. ఇదే తరహాలో మల్లాపూర్ మండలంలోని పోలీస్ స్టేషనులో విధులు నిర్వహిస్తున్న ఓ నాలుగో సింహం రూల్స్ వీడి దారి తప్పింది. ఎఫ్ఐఆర్ చేయాలన్న సానుకూలంగా స్పందించాలన్న కట్నం చదివించాల్సిందిగా ఫిర్యాదు దారులను గట్టిగానే అడుగుతున్నారు. ఓ ఫిర్యాదు దారుడు నుండి డబ్బులు 2000 ఆశించిందే కాక.. పెద్ద సారు మీ నుండి ఎక్స్పెక్ట్ చేస్తే ఇచ్చేంత డబ్బు వుందా అంటూ మాట్లడిన రికార్డు చక్కర్లు కొడుతుంది. ఇంతటితో ఆగని కానిస్టేబుల్ ఏకంగా ఫిర్యాదు దారుడి మహిళా కుటుంబీ కురాళితో ఫోన్ లో మెసెజ్ లు చేసిన తీరు మితిమీరి పోయింది ఇది గుర్తించిన సదరు బాధితుడు ఉన్నతాధికారులను సంప్రదించిన విషయం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఫ్రెండ్లి పోలిస్ వ్యవహార శైలి ఇదేనా అంటూ.. ఖాకీ చొక్కాకు



ఉన్న విలువను దిగజార్చేలా వ్యవహరిస్తున్న కానిస్టేబుల్ పై చర్యలు తీసుకోవాలని బాధితుడు జిల్లా అధికారులకు ఫిర్యాదు చేసినట్లు విశ్వసనీయ సమాచారం. డొంక లాగితె ఇంకా బయటికి వచ్చే విషయాలు మరెన్నో వున్నట్లు తెలుస్తోంది. కానిస్టేబుల్ పై విచారణ చేపట్టి శాఖపరమైన చర్యలు తీసుకుంటారా..బాధితుడి ఫిర్యాదు పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తారో వేచి చూడాలి.

## అయ్యప్ప స్వాములకు అన్నదానం (బీక్ష ) ఏర్పాటు చేసిన ముస్లిం కమిటీ అధ్యక్షుడు

**సూర్య మెట్‌పల్లి**



అయ్యప్ప దీక్ష చేపట్టిన స్వాములకు అన్నదానం (బీక్ష) ఏర్పాటు చేసి ముస్లిం కమిటీ అధ్యక్షుడు మత సామరస్యాన్ని చాటుకున్నాడు. మతాలు వేరైనా.. మనుషులంతా ఒక్కటే అనే భావనతో అన్నదానం చేసినట్లు తెలిపాడు. వివరాల్లోకి వెళ్తే.. మెట్‌పల్లి పట్టణంలోని టిపిసిసి డెలిగేట్ మెంబర్ కల్వకుంట్ల సుజీత్ రావు నివాసంలో టిపిసిసి డెలిగేట్ మెంబర్ కల్వకుంట్ల సుజీత్ రావు, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్ తో పాటు మరి కొంతమంది అయ్యప్ప స్వాములకు ఆదివారం మర్కజి ఇంతేజామీ కమిటీ మిల్లతే ఇస్లామీయ అధ్యక్షుడు ఖుతుబొద్దీన్ పాషా అన్నదానం చేశాడు. దగ్గరుండి స్వాములకు భోజనాన్ని వడ్డించాడు. ఈ సందర్భంగా ఎన్నో రోజులుగా అయ్యప్ప స్వాములకు అన్నదానం చేయాలనుకుంట ున్నానని, ఆ కోరిక నేడు నెరవేరిందని ఖుతుబొద్దీన్ పాషా హర్షం వ్యక్తం చేశాడు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ జిల్లా కోఆర్డినేటర్ వాకిటి సత్యం రెడ్డి, బైండ్ల శ్రీకాంత్, కల్లెడ గంగాధర్, సాగర్, అమ్ముల పవన్, భరత్, మహబూబ్, అన్వర్, శీను తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల ఉన్నతిలో తల్లిదండ్రుల గురువుల పాత్ర కీలకం.

### - ప్రముఖ సైకాలజిస్ట్ గంప నాగేశ్వరరావు.

**సూర్య,రాయికల్**

రాయికల్ పట్టణ కేంద్రంలోని ప్రగతి ఉన్నత పాఠశాలలో ఆదివారం' 'విజయతార"అనే ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ సైకాలజిస్ట్,ఉత్తమ కమ్యూనికేషన్ అవార్డు గ్రహీత గంప నాగేశ్వరం ~ావు పాల్గొని ఉపాధ్యాయులకు,విద్యార్థులకు,తల్లిదండ్రులకు, వేర్వేరుగా ప్రత్యేక కౌన్సిలింగ్ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు తమలోని భయాన్ని వీడితే విజయం సాధించ వచ్చని,సెల్ ఫోన్ కు,టీవీకి,చాటింగ్ కు దూరంగా ఉండాలని,ఏ రోజు పనిని ఆ రోజు పూర్తి చేసుకునేలా ప్రత్యేక సమయ సారిణి ఏర్పాటు చేసుకోవాలని,24 గంటల సమయాన్ని దేనికి ఏ విధంగా కేటాయించుకోవాలో విద్యార్థులకు సూచించారు. పరీక్షా సమయంలో శ్రద్ధగా చదవాలని విద్యార్థులకు తెలిపారు. తల్లిదండ్రులతో మాట్లాడుతూ ప్రతి తల్లిదండ్రి పిల్లలతో సమయం కేటాయించాలని,పిల్లలను అతిగారాభంగా చూడకూడదని,వారికి ఎట్టి పరిస్థితుల్లో సెల్ ఫోన్ ఇవ్వవద్దని,మంచిని తెలియజేయాలని,చెడు చేస్తే మందలించాలని తల్లిదండ్రులకు సూచించారు. అనంతరం పాఠశాల యాజమాన్యం గంప నాగేశ్వరరావును శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్,ప్రిన్సిపాల్ బాలె జయశ్రీ శేఖర్, అకాడమిక్ డైరెక్టర్ నిఖిల్ కుమార్,ఉపాధ్యాయ బృందం, తల్లిదండ్రుల ం,విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.






## సింగరేణిలో నేటి నుండి 55వ రక్షణ పక్షోత్సవాలు

### -ముస్తాబైన గనులు,ఓపెన్ కాస్ట్ లు

**సూర్య, సెంటినరీ కాలనీ**

సింగరేణి సంస్థలో నేటి నుండి 21వ తేదీ వరకు రక్షణ పక్షోత్సవాలు నిర్వహించడానికి యజమాన్యం సర్కులర్ జారీ చేసింది. ఈ నెల 25వ తేదీ నుండి డిసెంబర్ 7వ తేదీ వరకు యాన్యువల్ సేఫ్టీ పక్షోత్సవాలు-2023 నిర్వహించలని మొదట నిర్ణయించారు. కాగ అనివార్య కారణాల వల్ల డిసెంబర్ 9 వ తేదీకి మార్చడం జరిగింది. ఈ మేరకు యజమాన్యం ఉత్తర్వులు జారీ చేసింది. 55వ రక్షణ ఉత్సవాలు ఘనంగా నిర్వహించాలని సూచింది. 22 భూగర్భ గనులు, 17 ఓపెన్ కాస్ట్ లు, టీఎస్ జన్ కో ఓపెన్ కాస్ట్, సిహెచ్పిలు, ఏరియా వర్క్ షాప్, 132 కెవి సబ్ స్టేషన్, సోలార్ ప్లాంట్ లు, కాలనీలు, ఎంవిటిసి లు, హాస్పిటల్స్, సాండ్ స్టోయింగ్ లలో ఈ ఉత్సవాలు నిర్వహించాలని సూచించింది. అన్ని ఏరియాలను మూడు విభాగాలుగా విభజించి ప్రత్యేక కమిటీల ద్వారా రక్షణ అధికారుల బృందం తనిఖీలు నిర్వహిస్తుంది. మొత్తం 67 ప్రైజ్ లు ఇస్తారు.

## పరామర్శించిన రెడ్డి ఐక్యవేదిక సంఘం.

**సూర్య చిగురుమామిడి.**

చిగురుమామిడి మండల రెడ్డి సంఘము ఐక్యవేదిక వర్కింగ్ ప్రెసిడెంట్ నవాబుపేట గ్రామానికి చెందిన కాంతాల మహిపాల్ రెడ్డి మాతృమూర్తి పుష్పలత అనారోగ్య కారణంతో మృతిచెందగా వారి కుటుంబాన్ని,ఇటీవల కాలంలో గుండెపోటుతో మృతి చెందిన కూతురు శ్రీపతి రెడ్డి కుటుంబాన్ని రెడ్డి ఐక్యవేదిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు పోటు మల్లారెడ్డి, రెడ్డి సంఘం మండల అధ్యక్షుడు కాటం సంపత్ రెడ్డి ఆధ్వర్యంలో పరామర్శించారు. వారి మృతికి గల కారణాలను వారి కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకుని,వారి ఆత్మకు శాంతి చేకూరాలని వారి కుటుంబాలకు భగవంతుడు మనోధైర్యాన్నికల్పించాలని కోరారు. ఈ పరామర్శలో రెడ్డి ఐక్యవేదిక ఉపాధ్యక్షుడు పోటు మల్లారెడ్డి,చిగురుమామిడి మండల రెడ్డి ఐక్యవేదిక గౌరవ అధ్యక్షుడు వంటకాల సంపత్ రెడ్డి,మండల రెడ్డి ఐక్యవేదిక అధ్యక్షుడు కాటం సంపత్ రెడ్డి,మండల ఐక్యవేదిక ప్రధాన కార్యదర్శి కేతిరెడ్డి కొండాల్ రెడ్డి, మండల ఉపాధ్యక్షుడు సంధి రాజిరెడ్డి,నవాబుపేట గ్రామ రెడ్డి సంఘం అధ్యక్షుడు కూతురు సంపత్ రెడ్డి, సింగిల్ విండో డైరెక్టర్ కూతురు రవీందర్ రెడ్డి, నందికొండ మల్లారెడ్డి,జంగా రాజిరెడ్డి, కాంతల రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.





## జోతక్క సంస్మరణ సభ..

**సూర్య మెట్‌పల్లి:-**

మెట్‌పల్లి మాజీ ఎమ్మెల్యే కొమిరెడ్డీ జోతక్క సంస్మరణ సభ పట్టణంలోని 23వ వార్డులో కాంగ్రెస్ సీనియర్ నాయకుడు ఎర్రోళ్ల హనుమాన్లు యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సుప్రీం కోర్టు అడ్వకేట్ కొమిరెడ్డి కరమ్ చంద్, కొమిరెడ్డి విజయ్ ఆజాద్ లు ముఖ్య అతిథిగా హాజరై జోతక్క చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మెట్‌పల్లి ఎమ్మెల్యే గా జోతక్క చేసిన సేవలను ఆమెతో వారికున్న అనుబంధాన్ని కాలని వాసులు గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు జెట్టి లింగం,కౌన్సిలర్ యామ రాజయ్య, గుంటుక విష్ణు, రైసోద్దీన్, మానుకల గంగాధర్, బత్తుల లక్ష్మణ్, కాజా అజీమ్, వంగ వేణు, భాస్కర్, రిజ్వాన్, వసీం తదితరులు పాల్గొన్నారు.



## సీఎం సహాయనిధి చెక్కు అందజేసిన ఎమ్మెల్సీ

**సూర్య,రాయికల్**

మండలంలోని బోర్నపల్లి గ్రామానికి చెందిన గుగ్గిళ్ళ రాకేష్ యాదవ్ కు సీఎం సహాయనిధి ద్వారా మంజూరైన చెక్కును పట్టభద్రుల ఎమ్మెల్సీ టీ. జీవన్ రెడ్డి అందజేశారు. సీఎం సహాయనిధి పేద ప్రజలకు అండగా నిలుస్తున్నదని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కొయ్యడి మహిపాల్ రెడ్డి,కోడిపెల్లి ఆంజనేయులు,మ్యాకల రమేష్,తలారి రాజేష్, జలంధర్ రెడ్డి,గంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు. మృతుల ఆత్మకు శాంతి చేకూరాలి.



## పారిశుద్ధ్య పనులను పర్యవేక్షించిన కమిషనర్

**సూర్య,రాయికల్**

రాయికల్ పట్టణంలో 8వ రోజు ప్రజా పాలన విజయోత్సవం లో భాగంగా పట్టణంలోని 11వ వార్డులో స్వచ్ఛ పారిశుద్ధ్య కార్యక్రమాన్ని నిర్వహించారు .ఇట్టి పనులను మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్ గౌడ్,వార్డు కౌన్సిలర్ మ్యాకల అనురాధ పర్యవేక్షించారు. పరిశుభ్రత పై పాటించవలసిన జాగ్రత్తలు ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో వార్డు ఇంచార్జ్ ఫయాజ్, నాయకులు మ్యాకల రమేష్, పారిశుద్ధ్య సిబ్బంది పాల్గొన్నారు.

## కుంగ్ ఫు లో రాయికల్ విద్యార్థుల ప్రతిభ

**సూర్య,రాయికల్**

రాయికల్ పట్టణానికి చెందిన కరాటే మాస్టర్ కనుక ప్రభాకర్ వద్ద శిక్షణ పొందిన విద్యార్థులు లక్షెట్టిపేటలో ఆదివారం జరిగిన రాష్ట్ర స్థాయి కుంగ్ ఫు కరాటే పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచారు. కనుక అఖిరణంద,యశోద సాహిత్య,స్తంభం నిత్య,పెరుమాల్ల విహారిలు బంగారు పతకాలు సాధించగా,పెరుమాల్ల విశ్వశ్రీ వెండి పతకాన్ని సాధించింది. పతకాలు సాధించిన విద్యార్థులను పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో మాస్టర్ కనుక ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.



## జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్ ని మర్యాదపూర్వకంగా కలిసిన

# డిక్కీ జిల్లా ప్రతినిధి నల్ల శ్యామ్

**సూర్య జగిత్యాల ప్రతినిధి:** దళిత్ ఇండియన్ చాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ(డిక్కీ) సంస్థ జిల్లా సమన్వయకర్తగా నూతనంగా నియమింపబడిన నల్ల శ్యామ్ శనివారం జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్ ను మర్యాదపూర్వకంగా కలిసి తన నియామక పత్రాన్ని కలెక్టర్ కు అందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ శ్యామ్ ను అభినందించారు. డిక్కీ కార్యకలాపాల గురించి అడిగి దాని కార్యకలాపాలను విస్తృతపరచాలని శ్యామ్ కు సూచించారు. అనంతరం జిల్లా సమన్వయకర్త శ్యామ్ మాట్లాడుతూ డిక్కీ సంస్థ తనను నమ్మి జగిత్యాల జిల్లా సమన్వయకర్తగా నియమించడం జరిగిందనీ, మనిషి ఎదుగుదలలో ముఖ్య భాగమైన సాంఘిక, రాజకీయ, ఆర్థిక రంగాలలో ఒకటైన ఆర్థిక రంగంలో డిక్కీ సంస్థ గత 20 సంవత్సరాలుగా పద్మశ్రీ మిలింద్ కాంబ్లి 2005 సంవత్సరంలో మహారాష్ట్రలోని పూణే వేదికగా స్థాపించడం జరిగిందనీ తెలిపారు. 2010లో అప్పుడు ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ లో ఈ సంస్థ కార్యక్రమాలు ప్రారంభమయ్యాయని, అప్పటిన ఒడి ఇప్పటివరకు అనేక కార్యక్రమాలను చేపట్టి విజయవంతంగా దళితుల ఆర్థిక సావలంబన



కోసం కృషి చేయడం జరుగుతోందన్నారు. ముఖ్యంగా, దళితులను కేంద్ర బిందువుగా చేసుకొని ఈ సంస్థ అనేక కార్యక్రమాలు నిర్వహించి వాటిని విజయవం తంగా చేస్తోంది. కొన్ని ఉదాహరణలు చూపుతూ, దళితులకు ఎటువంటి ఆర్థిక సంస్థలు లేదా బ్యాంకుల నుండి ఖచ్చితమైన స్వావలంబన అందకపోవడం వలన, డిక్కీ సంస్థ ప్రతిష్ఠాత్మకమైన స్టాండప్ ఇండియా స్కీం ని తీసుకురావడం జరిగింది. దీని ద్వారా అనేక దళితులు అన్ని వర్గాల మహిళలు లక్షలాదిమందిగా లబ్ధి పొందారని వివరించార ు.అదేవిధంగా కేంద్రంలోని అనేక ప్రభుత్వ సంస్థలలో దళితులు కాంట్రాక్ట్ పనులు చేసుకునేందుకు ఈ ప్రోక్యూర్మెంట్ పాలసీ కింద నాలుగు శాతం పొందడం జరిగింది. ఇప్పుడు మనం తెలంగాణలో అనుభవిస్తున్న టీఫైడ్ కార్యక్రమం ద్వారా, తెలంగాణలోని దళితులు కాంట్రాక్టులో 15% పొందుతునా న్నరంటే ఆ పేరు డిక్కీ సంస్థ కే దక్కుతుందన్నారు. అనేక కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలతో కలిసి పని చేస్తూ, దళిత ఆర్థిక అభివృద్ధి ధ్యేయంగా, పద్మశ్రీ రవి కుమార్ నర ఆధ్వర్యంలో అనేక కొత్త పథకాలు దళిత యువతకు అన్ని విధాలుగా సహకారం అందించేలా ముందుకు సాగుతున్నాయని వెల్లడించారు. ఇలాంటి గొప్ప సంస్థలో సేవ చేయడానికి తనకు అవకాశం లభించడం ఎంతో సంతోషం, గౌరవంగా భావిస్తున్నానన్నారు. తనని నమ్మి ఇంత గొప్ప బాధ్యతను అప్పగించిన సంస్థ జాతీయ అధ్యక్షులు పద్మశ్రీ రవి కుమార్ నర, రాష్ట్ర అధ్యక్షురాలు అరుణ దాసరి , రాష్ట్ర కోఆర్డినేటర్ నారాయణ దాసరి, రాష్ట్ర ముఖ్య కార్యవర్గానికి ఈ సందర్భంగా శ్యామ్ కృతజ్ఞతలు తెలిపారు. నమ్మకాన్ని ఎట్టి పరిస్థితుల్లో వమ్ము చేయకుండా జిల్లాలోని అన్ని విభాగాల అధికారులతో సమన్వయం చేసుకుంటూ జిల్లా లోని దళితుల ఆర్థిక అభివృద్ధి కొరకు కృషి చేస్తానని తెలిపారు.

# మా అభివృద్ధే వారి ఆరోపణలకు సమాధానం

## -త్వరలో ప్రజలే సమాధానం చెబుతారు -రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్

**సూర్య-గోదావరిఖని:** రామగుండం నియోజకవర్గం లో గడిచిన ఏడాది కాలం నుండి జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు తమపై ఆరోపణలు చేసే వారికి సమాధానం అని రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ అన్నారు. ఈ మేరకు ఆదివారం రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 38 వ డివిజన్ లో పైలట్ ప్రాజెక్టు గా మేజర్ నిర్మిస్తున్న నాలా పనులు కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్లతో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ రామగుండం నియోజకవర్గం లో మార్పు మొదలైందని దాదాపు 25 సంవత్సరాలుగా ప్రజల మధ్య ఉంటున్న తనకు ఇక్కడి ప్రజల అవసరాలు, అవసరతలు, అక్కరలు ఏంటో తెలుసునని, గత బీఆర్ఎస్ పార్టీ ప్రభుత్వం హయాంలో నియోజకవర్గ అభివృద్ధి తిరోగమించిందని ఆవేదన వ్యక్తం చేశారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ సరిగ్గా లేకపోవడం ద్వారా ఎక్కడపడితే అక్కడ చెత్త చెదారం కురుకుపోయి చెడు వ్యర్థాలతో..



దుర్వాసనతో ప్రజలు చాలా ఇబ్బందికి గురయ్యారని అన్నారు. రోడ్ల నిర్మాణం వెడల్పు, లైటింగ్, కమర్షియల్ కాంప్లెక్స్ నిర్మాణం నిర్మాణం విషయంలో గత పాలకులు తీవ్ర నిర్లక్ష్యంతో వ్యవహరించారని, ఏడాది క్రితం కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు రూ.500 కోట్లు మంజూరు కాగా రూ.280 కోట్ల వ్యయంతో టెండర్లు పూర్తయ్యాయి పనులు ప్రారంభమయ్యాన్ని తెలిపారు. ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత మొదటి సంవత్సరకాలంలో నిధులు సమకూర్చి, టెండర్ల ప్రక్రియ పూర్తి చేశామని, ద్వితీయ సంవత్సరం ఆదర్శవంతంగా, అద్భుతంగా నియోజకవర్గానికి పూర్వ వైభవంతో పాటు, అన్ని రకాల సదుపాయాలతో ప్రజలు జీవించే విధంగా తీర్చిదిద్దడం జరుగుతుందని తెలిపారు. ముఖ్యంగా విద్య, వైద్యం, ఉపాధి అవకాశాలు కల్పించే విధంగా ముందుకు ముందుకు వెళ్లనున్నట్లు రాజ్ ఠాకూర్ చెప్పారు. రామగుండం నియోజకవర్గ అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తున్న తనకు ప్రజలు సహకరించాలని కోరారు. రామగుండం నియోజకవర్గ ప్రజలకు ఎన్నికల ముందు ఏదైతే మార్పు కావాలని కోరుకున్నారో ఆ మార్పును యేడాది పాలన లోనే ప్రజలు చూడడం జరుగుతుందని, ప్రజల నమ్మకాన్ని నిలబెట్టడంలో నాకు సహకారాన్ని అందిస్తున్న కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులకు, మిగతా వారందరికీ ధన్యవాదములు తెలిపారు. తాను చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు పూర్తిస్థాయిలో అమలైన ప్రజలే తమపై ఆరోపణలు చేసే వారికి సమాధానం చెబుతారని, భవిష్యత్తులో వారికి రాజకీయ పుట్టగతులు ఉండవని అన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్పొరేటర్లు, వివిధ విభాగాల అధ్యక్షులు పాల్గొన్నారు.

# భారత దేశ అభివృద్ధి,రక్షణే బిజెపి ప్రధాన లక్ష్యం

## - రాష్ట్ర కార్యవర్గ సభ్యులు. కోమల్ల ఆంజనేయులు

**సూర్య,ఇల్లంతకుంట.** భారత దేశ ప్రజాభివృద్ధి, రక్షణే ప్రధాన లక్ష్యంగా ముందుకు బిజెపి సాగుతుందని రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోమల్ల ఆంజినేయులు అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర కార్యవర్గ కోమల్ల అంజినీయులు మాట్లాడుతూ భారతదేశాన్ని శక్తివంతమైన, సౌభాగ్యకరమైన దేశంగా తీర్చిదిద్దడం, భారత దేశపు ఘనమైన ప్రాచీన సంస్కృతిని ప్రపంచానికి చాటిచెప్పడం, దేశాన్ని అభివృద్ధి పథంలోకి పయనింపజేయడం, ప్రపంచంలో భారతదేశాన్ని శక్తివంతమైన దేశంగా తీర్చిదిద్ది ప్రపంచశాంతి, అంతర్జాతీయ న్యాయంలో భారత పాత్రను పెంచడం దేశాన్ని విశ్వగురు స్థానం నిలుపడం పార్టీ లక్ష్యం అని తెలిపారు రాజ్యాంగములో ఉన్న కొన్ని విశాలమైన ఆశయాలు. దేశాన్ని శక్తివం తమైన ప్రజాస్వామిక రాజ్యాంగా తీర్చిదిద్ది పౌరులందరికీ కుల, మత, లింగ భేదాలు లేకుండా రాజకీయ, ఆర్థిక, సాంఘిక న్యాయాన్ని, స్వేచ్ఛను కల్పించడం పార్టీ ఆశయాలుగా పెట్టుకు ఒడి అన్నారు పార్టీ ఆశయాలు నెరవేర్చేది కార్యకర్తలు సంకల్పం మే అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ దేశెట్టి శ్రీనివాస్, మాజీ మండల అధ్యక్షులు నాగసవ ుద్రాల సంతోష్, మ్యాకల మల్లేశం, కొలనూర్ ముత్తక్క, బత్తిని స్వామి, భూమల్ల అనిల్, చిమ్మన గొట్టు శ్రీను ,బత్తిని సాయి గౌడ్, కట్కూర్ తిరు పతి, అమ్ముల అశోక్,కమలాకర్ రావు, కోలా సంతోష్ గౌడ్, పొన్నం కృష్ణ, గిని శ్రీనివాస్, లోకోజ్ చంద్రం తదితరులు పాల్గొన్నారు.





# సి.ఎం. కప్ గ్రామస్థాయి క్రీడలు ప్రారంభం

**సూర్య,రాయికల్** రాయికల్ మండల అల్లీ పూర్ గ్రామంలో సి.ఎం. కప్ క్రీడలను జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి రవికుమార్ ప్రారంభించారు.క్రీడల అధికారి రవికుమార్ మాట్లాడుతూ ఈ క్రీడల ద్వారా గ్రామ స్థాయి నుండి క్రీడలను అభివృద్ధి చేయాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ సెక్రటరీ శేఖర్,గ్రామ పెద్దలు వెంకటేశ్వర్లు,పీడీ,లు కృష్ణ ప్రసాద్,కోటేశ్వర రావు,సీనియర్ క్రీడా కారులు సతీష్,రాజేందర్,రాజ్ కుమార్,విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



# ముఖ్యమంత్రిని కలిసిన జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు-

## - కొడగాని వెంకటేష్..

**సూర్య బోయినపల్లి.** రాజన్న సిరిసిల్ల జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షునిగా ఎన్నికైన తర్వాత మొదటి సారి సిఎం రేవంత్ రెడ్డి ని కలిసిన డా. కొడగాని వెంకటేష్. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా జరిగిన యూత్ కాంగ్రెస్ ఎన్నికల్లో రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షునిగా 9,314 ఓట్లతో భారీ విజయం సాధించడంతో సిఎం రేవంత్ రెడ్డి ని హైదరాబాద్లోని జూబ్లీహిల్స్ నివాసంలో మర్యాద పూర్వకంగా ఆదివారం కలిసారు. ఈ సందర్భంగా సిఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర%శీ%లో అధికారం సాధించడంలో యూత్ కాంగ్రెస్ పాత్రను కొనియాడారు. అలాగే భవిష్యత్తులో యూత్ కాంగ్రెస్ నాయకులకు మంచి భవిష్యత్ ఉండేలా కార్యాచరణ చేపడతామని తెలిపారు.

# సీఎం సహాయనిధి చెక్కు అందజేసిన ఎమ్మెల్సీ

**సూర్య,రాయికల్** మండలంలోని బోర్నపల్లి గ్రామానికి చెందిన గుగ్గిళ్ళ రాకేష్ యాదవ్ కు సీఎం సహాయనిధి ద్వారా మంజూరైన చెక్కును పట్టభద్రుల ఎమ్మెల్సీ టీ. జీవన్ రెడ్డి అందజేశారు.సీఎం సహాయనిధి పేద ప్రజలకు అండగా నిలుస్తున్నదని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కొయ్యడి మహిపాల్ రెడ్డి,కోడిపెల్లి ఆంజనేయులు,మ్యాకల రమేష్,తలారి రాజేష్, జలంధర్ రెడ్డి,గంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రెవెన్యూ అధికారుల నిర్లక్ష్యం.. దరఖాస్తులు ప్రత్యక్షం.

**సూర్య,రాయికల్** ప్రజల నుండి దరఖాస్తులు తీసుకున్న అధికారులు వాటిని భద్రపరచాల్సి ఉండగా,విధుల పట్ల నిర్లక్ష్యం వహించడం తో ప్రజల దరఖాస్తులు కార్యాలయం బయట ప్రత్యక్షమైన సంఘటన రాయికల్ తహసిల్ కార్యాలయంలో వెలుగు చూసింది. రాయికల్ మండలంలో వివిధ గ్రామాల నుండి ప్రజలకు అవసరమైన కుల,ఆదాయ తదితర దరఖాస్తు పత్రములు స్వీకరించి,విచారణ జరిపి మండల తహసిల్దార్ సంతకాలతో కూడిన పత్రాలను కార్యాలయంలో భద్రపరచాల్సి ఉండగా,సంబంధిత అధికారుల నిర్లక్ష్యం వల్ల కుల, ఆదాయ తదితర దరఖాస్తు ఫారం లు కార్యాలయం బయట పడి వేయడంతో వాటిని పిల్లలు ఆట వస్తువులుగా భావించి రోడ్లపై పారవేయడంతో అటుగా వెళ్లిన ప్రజల కంట పడడంతో పాత్రికేయులకు సమాచారం ఇచ్చారు.పౌరుల యొక్క పత్రాలను రహస్యంగా భద్రపరచాల్సిన రెవెన్యూ అధికారులు నిర్లక్ష్యం వహించి, ప్రజల యొక్క ఆత్మ గౌరవం దెబ్బతినే విధంగా వారి సమాచారాన్ని ఇతరులకు తెలిపే విధంగా పత్రాలను బయట వేయడం పట్ల ప్రజలు అసహనం వ్యక్తం చేశారు.మండల మేజిస్ట్రేట్ కార్యాలయంలోనే దరఖాస్తు పత్రాలకు రక్షణ లేకపోతే ఎలా అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.ఇట్టి వ్యవహారంపై ఉన్నతాధికారులు స్పందించి విధుల పట్ల నిర్లక్ష్యం వహించిన వారిపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# రాజన్న ఆలయానికి ఆర్ జే సి క్యాడర్ ఈఓను నియమించాలి

## - మాజీ ధర్మకర్త పొలాస నరేందర్

**సూర్య వేములవాడ**

వేములవాడ శ్రీ రాజ రాజేశ్వర స్వామి ఆలయానికి ఆర్ జే సి క్యాడర్ ఈఓను నియమించాలని మాజీ ధర్మకర్త పొలాస నరేందర్ డిమాండ్ చేశారు. ఆయన మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రాలనుండే కాకుండా ఇతర రాష్ట్రాలనుండి కూడా దైవదర్శనం కొరకు లక్షలాది మంది భక్తులు వస్తుంటారన్నారు. భక్తుల వలన రాజన్న ఆదాయం సుమారు 100 కోట్లు వరకు పెరిగిందని, రాజన్న ఆలయం రీజనల్ జాయింట్ కమీషనర్ క్యాడర్ గల ఆలయానికి తరుచుగా అసిస్టెంట్ కమీషనర్ క్యాడర్, డిప్యూటీ కమీషనర్ క్యాడర్ గల కార్యనిర్వాహనాది కారులను దేవాదాయ ధర్మాదాయ శాఖా వారు నియమించడం సరైనది కాదన్నారు. గతంలో అర్జేసి క్యాడర్ గల ఈఓలుగా శంకర్ రెడ్డి, ఏబి కృష్ణారెడ్డి, అరుణ కుమారి,రఘుపతి లాంటి వారు ఎందరో నియమించబడ్డారన్నారు. కనుక ఆర్.జే. సి.క్యాడర్ గల ఈఓలనే నియమించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. 100 కోట్ల రూపాయల ఆదాయం కల్గిన రాజన్న ఆలయానికి ధర్మకర్తల మండలి లేకపోవడం వలన కూడ చాల సమస్యలు ఏర్పడుతున్నాయని, కాబట్టి ఆలయానికి ధర్మకర్తల మండలి లేదా ఆలయ అభివృద్ధి కమిటీ లేదా ఆలయ సలహా మండలి పేరిట ఏదేని ఒక కమీటీ ఉన్నచో సమస్యలు వెంటనే పరిష్కారం జరుగుతాయని ఆలయ అభివృద్ధి కూడా వేగవంతంగా జరుగుతుందన్నారు. ఏ కమిటీ లేకపోవడం వలన అర్జేసి క్యాడర్ గల ఈఓ లేకపోవడం వలన సరియైన నిర్ణయాలు తీసుకోలేక ఆలయ ఉద్యోగుల సమస్యలు, అభివృద్ధికి సంబంధించిన నీటి సౌకర్యం, శానిటేషన్, మురుగు కాల్వల నిర్మాణం,



రోడ్ల నిర్మాణం, కోడెల నిర్వహణ తదిర వంటి అభివృద్ధి పనులు జరుగుటలో చాల జాప్యం జరుగుతుందని, కమిటీతో పాటుగా ఆర్జేసి క్యాడర్ గల ఈఓను నియమించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కొరరంరాజన్న ఆలయ అనుబంధ దేవాలయాల పునర్నిర్మాణం చేపట్టాలని, రాజన్న ఆలయానికి పురాతన అనుబంధ దేవాలయాలైన శ్రీ భీమేశ్వరాలయం, శ్రీ నగరేశ్వరాలయం, శ్రీ కేదారేశ్వర స్వామీ వారి ఆలయాలతో పాటుగా ఇతరత్రా ఆలయాల అభివృద్ధి కూడ వేగవంతంగా జరిగేలా చూడాల న్నారు. పురాతనమైన ఇట్టి అనుబంధ ఆలయాలు రోజురోజుకు శితిలావస్థకు చేరుకుంటున్నాయని, ఆలయానికి ధర్మకర్తల మండలి లేకపోవడం వలన కొన్ని పండుగలు మొక్కుబడిగా జరుగుతున్నాయని, ఉదాహరణకు శ్రీ త్యాగరాజ స్వామీ వారి ఆరాధన వంటి గొప్ప కార్యక్రమాలు మొక్కుబడిగా జరుగుతున్నాయని, గతంలో ఎంతో వైభవంగా జరిగాయని గుర్తు చేశారు. ఆలయం ఆధ్వర్యంలో అన్ని అంగులతో ఆసుపత్రి ఏర్పాటు జరగాలని, రాజన్న భక్తులను దృష్టిలో ఉంచుకొని ఆలయం ఆధ్వర్యంలో పూర్తి స్థాయిలో,అన్ని అంగులలో ఆసుపత్రి ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. గతంలో ఆలయం ఆధ్వర్యంలో హోమియోపతి ఆసుపత్రిని కూడ ఆలయ అధికారులు విజయవంతముగా నిర్వహించుతున్నారని అన్నారు. మహాశివరాత్రి జాతరకు మొక్కు బడిగా రెనోవేషన్ కమీటీ ఏర్పాటు చేయాలని అన్నారు. మహాశివరాత్రి జాత్రాకు తాత్కాలికంగా మొక్కుబడిగా వారం రోజుల కొరకు రెనోవేశన్ కమిటీ వేసి చేతులు దులుపు కుంటున్నారని, అట్టి రెనోవేషన్ కమిటీ వచ్చే వరకే అధికారులు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారని, రెనోవేషన్ కమిటీ రాగానే వారికి దర్శనం,భోజనం,పాసులు,బ్యాడ్జీలు ఇచ్చి అధికారులు చేతులుదులుపు కుంటున్నారని తెలియజేశారు.రెనోవేషన్ కమిటీ కాల పరిధి కనీసం 6 మాసాలైన ఉండాలని, అప్పుడే సూచనలు, సలహాలు, పనులు ఏర్పాట్లలో బాగస్వాములు అవుతారన్నారు. రాజన్న ఆలయం ఆదాయం మరింత పెరగాలన్నా, భక్తులకు మెరుగైన సౌకర్యాలు కలుగాలన్న, ఆలయ పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉండాలన్న, ఆలయంలో కోడెల విషయంలో,వివిధ రకాల మొక్కుల టికెట్ల అమ్మకం విషయంలో, ఇతర వివిధ అంశాలలో పలు ఆరోపణలు రాకుండా అడ్డు కట్ట వేయుటకు గాను తక్షణమే ఆలయానికి రీజనల్ జాయింట్ కమీషనర్ క్యాడర్ గల కార్యనిర్వాహనాధికారిని, ధర్మకర్తల మండలి, లేదా అభివృద్ధి కమిటీని, లేదాదా సలహా కమిటీని ఏర్పాటు చేయుటకు కృషి చేయాలని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌ను కోరారు.

---

# ఇల్లంతకుంట విద్యార్థుల హవా

## - గైడ్ వి. మహేష్ చంద్ర ఉపాధ్యాయుడి కృషి

**సూర్య, ఇల్లంతకుంట**



మండల కేంద్రమైన ఇల్లంతకుంటలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థుల హవా ఆదివారం కొనసాగింది. ప్రభుత్వం ప్రజా పాలన విజయోత్సవంలో భాగంగా వేములవాడలో ని ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గత రెండు రోజులుగా నిర్వహించిన జిల్లా స్థాయి ఇన్స్పైర్, రాష్ట్రీయ బాల వైజ్ఞాని ప్రదర్శన నందు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు కుమారి ఒడ్నాల రేష్మ తయారుచేసిన “ఉమెన్ ఆయిట్, “అను ఎగ్జిబిట్ సీనియర్స్ విభాగం నందు జిల్లా స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచి రాష్ట్రస్థాయికి ఎంపిక కాబడింది. గైడ్ గా జీవశాస్త్రం పితామహుడు వి. మహేష్ చంద్ర వ్యవహరించడం పట్ల ఈ సాధన ద్వారా ఆపదలో ఉన్నటువంటి విద్యార్థులను కాపాడవచ్చని, ఒకవేళ వారి పైన అఘాయిత్యం జరిగినచో అఘాయిత్యానికి పాల్పడిన వారిని పట్టించడానికి కావలసిన ఆధారాలను చిత్రాలతో సహా సేకరించి పోలీస్ శాఖ తో పాటుగా సంబంధికులకు పంపిస్తుందని,అదే మాదిరిగా పాఠశాల నందు ఫిజికల్ సైన్స్ ఉపాధ్యాయులు గా పని చేస్తున్న మధుసూదన్ రావు ఆధ్వర్యంలో7 వ తరగతి విద్యార్థి, పడిగే భవిత్ చే తయారుచేసిన “ఫార్మర్ ఫ్రెండ్లీ ఎక్విప్మెంట్”(రైతు స్నేహ పూర్విక సాధనం) ఆహారం ఆరోగ్యం మరియు పరిశుభ్రత అను విభాగంలో జూనియర్ స్థాయిలో జిల్లాలో ప్రథమ స్థానం సంపాదించి రాష్ట్రస్థాయికి ఎంపిక అయింది. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలనందు బయోసైన్స్ స్కూల్ అసిస్టెంట్ గా పని చేస్తూ అనేకమంది విద్యార్థిని విద్యార్థులను అంతర్జాతీయ, జాతీయ మరియు రాష్ట్రస్థాయి పోటీలకు పంపించదానికి కృషిచేసిన ఉడత మహేష్ చంద్ర ను కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సన్మానించారు. ప్రధానోపాధ్యాయులు ఎం. ప్రేమ లత, గైడ్ గా వ్యవహరించిన జీవ శాస్త్రపీతమహుడు మహేష్ చంద్ర, మధుసూదన్ రావు లను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు రమణారెడ్డి, మంజుల, ప్రదీప్ రెడ్డి, లత, అనిల్ కుమార్, సునీత, పుష్పలత, కవిత, స్వప్న, సంపత్ రావు,సరిత, సత్తయ్య, ఫయాజ్, సుజాత దేవిలున్నారు.

---

# బిఆర్ఎస్ నాయకుల్లారా ఖబడ్దార్

**సూర్య ముస్తాబాద్**



వరుస ప్రెస్ మీట్‌లు పెడుతున్న బిఆర్ఎస్ నాయకుల పై కాంగ్రెస్ పార్టీ నాయకులు రంజాన్ నరేష్ తన ఆవేదనను వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రంజాన్ నరేష్ మాట్లాడుతూ కేకే మహేందర్ రెడ్డి గురించి మాట్లాడే ముందు ఆత్మ విమర్శన చేసుకోవాలని,కేకే మహేందర్ రెడ్డి అంటేనే తెలంగాణ ఉద్యమకారుడు,తెలంగాణ సమయములో అగన్న లేదు,బొగన్న లేదు,మీ రామన్న అసలే లేదు అంటూ తీవ్ర విమర్శలు చేశారు. సిరిసిల్ల ప్రాంతానికి తెలంగాణ ఉద్యమాన్ని తీసుకొచ్చింది కేకే మహేందర్ రెడ్డి,ఈ వాస్తవం సిరిసిల్ల ప్రజలకు తెలుసు తెలంగాణ రాష్ట్రానికి తెలుసు,ఈ మధ్య వరుస ప్రెస్ మీట్ లు పెడుతు మాట్లాడుతున్న బిఆర్ఎస్ నాయకులకు కూడా తెలుసు. సిరిసిల్ల ప్రాంతములో ఓటమి పాలైన మహేందర్ రెడ్డి ఆ ప్రాంత ప్రజలకు నేటికీ వారికి దగ్గరుండి వారి సమస్యలను తిరుస్తున్నాడు. మొన్నటి ఎలక్షన్ లో సిరిసిల్లలో స్థానికంగా ప్రజలకు అందుబాటులో ఉంటానని,మాట ఇచ్చిన కేటీఆర్ 6నెలలకు ఒకసారైనా సిరిసిల్ల ప్రాంతానికి రాని కేటీఆర్, నీ బూటకపు మాటలు బంధు చేయు అని, మహేందర్ రెడ్డి గురించి ఇక నుండి ఎవరు మాట్లాడిన సహించ బోమని యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు రంజాన్ నరేష్ తన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమములో నియోజక వర్గ వర్కింగ్ ప్రెసిడెంట్ మిడిదొడ్డి భాను,సారుగు వెంకటేష్,కోటూరి నవీన్,దఫా మహేష్,సురేష్, రాహుల్, అజయ్, శ్రావణ్,తదితరులు పాల్గొన్నారు.

---

# రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు విద్యార్థిని ఎంపిక

**సూర్య,ఇల్లంతకుంట**

మండలంలోని గాలిపల్లి ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న యాళ్ల నందిని అనే విద్యార్థిని రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మేకల పావని వ్యాయామ ఉపాధ్యాయుడు సానబాబు శుక్రవారం ప్రకటనలో తెలిపారు. జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో సీనియర్ ఉమెన్ విభాగంలో జిల్లా స్థాయిలో అత్యంత ప్రతిభ కనబరిచిన నందిని రాష్ట్రస్థాయి కి ఎంపికయ్యారు. ఈ నెల 7 నుండీ 9వరకు హైదరాబాద్ లో లోని లాల్ బహదూర్ స్టేడియం లో జరిగే రాష్ట్ర స్థాయి పోటిల్లో పాల్గొంటున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థిని అమ్మ ఆదర్శ కమిటీ చైర్ పర్సన్ బట్టు పద్మ శ్రీనివాస్ అభిందించారు.

---

# ముదిరాజ్ నాయకుడికి ఘన సన్మానం

**సూర్య వీర్నపల్లి**



వీర్నపల్లి మండల కేంద్రానికి చెందిన తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ జాతి కోసం అనునిత్యం పోరాటం చేసిన వైస్ ప్రెసిడెంట్ కొరివి కృష్ణ స్వామి తోడేటి సత్యం ముది రాజ్ ఆదివారం రాచర్ల గొల్లపల్లి గ్రామంలో మర్యాద పూర్వకంగా కలిసి సెలవుతో సన్మానించి పుష్ప కోసం అందజేశారు. ఈ కార్యక్రమంలో కొరవి కృష్ణవి స్వామి, సేవ సమితి నాయకులు మండేపల్లి రవి ముదిరాజ్, పిట్ట నాగరాజు, బొమ్మణవేణి కృష్ణ ముదిరాజ్, దోమకొండ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# పల్లెల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక తీసుకుంటుంది

## - మండల కాంగ్రెస్ అధ్యక్షుడు జలగం ప్రవీణ్ కుమార్

**సూర్య తంగళ్లపల్లి**



ఇందిరా నగర్, భారత్ నగర్ గ్రామాలలో ఎస్టీఎఫ్ నిధులతో ఏర్పాటు చేసిన నాలుగు హైమాస్ లైట్లను మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నర్సింగమ్ గౌడ్,కాంగ్రెస్ నాయకులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకుంటుందని తెలిపారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ ప్రజా పాలనలో పల్లెల అభివృద్ధి,ప్రజా సంక్షేమానికి సీఎం రేవంత్ రెడ్డి అనేక నిధులను కేటాయిస్తున్నారని పేర్కొన్నారు. నిధులు మంజూరుకు సహకరించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,సిరిసిల్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డి లకు కృతజ్ఞతలు తెలిపిన గ్రామస్తులు. ఈ కార్యక్రమంలో ఏఎంసి డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి,గ్రామ శాఖ అధ్యక్షుడు భాను,మాజీ ఎంపీటీసీ బైర్నేని రాము,జిల్లా యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ రాజు,భరత్ గౌడ్,మల్లేష్ యాదవ్, తిరుపతి గౌడ్,నరేష్,వెంకట్, మాధవ రెడ్డి, హరీష్,రమేష్,యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# సెస్ విద్యుత్ ప్రజావాణి ప్రతి సోమవారం

**సూర్య బోయినపల్లి**

సెస్ విద్యుత్ వినియోగదారులకు చేరువయ్యే కార్యక్రమంలో భాగంగా వారి యొక్క ఫిర్యాదులు తీసుకొని సకాలంలో పరిష్కరించేందుకు సెస్ బోయినపల్లి సెక్షన్ ఆఫీస్ లో ప్రతి సోమవారం ఉదయం 10.30 గం నుండి 1.00 గం వరకు విద్యుత్ ప్రజావాణి కార్యక్రమం నిర్వహిస్తున్నమని బోయినపల్లి సెస్ ఏఈ ప్రశాంత్ ఆదివారం ప్రకటన ద్వారా తెలిపారు. మండల పరిధిలోని అన్ని గ్రామాల వినియోగదారులందరికి ఈ సదా అవకాశం వియోగించుకోగలరని కోరారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో టీచర్ల సంఖ్య పెంచాలి

## - ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి కళ్యాణ్ కుమార్

**సూర్య గంభీరావుపేట**



మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో టీచర్ల సంఖ్యను పెంచాలని ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి కళ్యాణ్ కుమార్ డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ పాఠశాలలో సరిపడా టీచర్లు లేక విద్యార్థులకు బోధన ఎలా అందుతుందని ప్రభుత్వాలు మారిన ప్రభుత్వ పాంశాలల సమస్యలు తీర్చడంలో ప్రభుత్వం ఎందుకు బాధ్యత వహిస్తలేదని మండిపడ్డారు. అన్ని సబ్జెక్టులకు టీచర్లు ఉంటేనే విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుతుందని పాఠశాలలో ఖాళీగా ఉన్న టీచర్ల పోస్టులను వెంటనే భర్తీ చేయాలని నేనే పక్షంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేస్తామని కళ్యాణ్ కుమార్ హెచ్చరించారు.

# శ్రీహిత సూపర్ మార్కెట్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే విజయ రమణారావు

**సూర్య - సుల్తానాబాద్**

సుల్తానాబాద్ పట్టణ కేంద్రంలో గజభీంకార్ అనిల్ యాజమాన్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీహిత సూపర్ మార్కెట్‌ను ఆదివారం పెద్దపల్లి ఎమ్మెల్యే చింత కుంట విజయ రమణారావు ప్రారంభించారు. అనంతరం మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గజభీంకార్ జగన్ ఆధ్వర్యంలో కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే విజయ రమణారావు ను ఘనంగా సత్కరించారు.